పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు



# సామాన్యులకు ప్రైవేటు వైద్యం అందని ద్రాక్షేనా..?

## టెస్టుల పేరుతో రోగుల జేబులకు చిల్లు
## బేరమాడని, అప్పులు లేని ఏకైక వ్యాపారం
## రోగుల భయంతో వ్యాపారం
## అవసరం లేకున్నా విపరీతంగా మందులు వాడకం
## అధికారులు దృష్టి సారిస్తేనే పేదలకు మేలు

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జూలై 23**

ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. వైద్యం నామమాత్రంగానే ఉంది. ఆరోగ్యశ్రీ వర్తింపజేసి కొన్ని పరీక్షలు నిమిత్తం డబ్బులు అదనంగా కట్టవలసి ఉంటుందని, ఆపరీక్షలు ఆరోగ్యశ్రీ కిందకు రావని రోగుల నుంచి వసూలు చేస్తున్నారు. దీంతో వైద్యం కోసం వచ్చిన రోగులు అవాక్కవ్వాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆపరేషన్ సమయంలోనూ రక్తం అవసరం చెప్పి రోగుల నుంచి డబ్బులు గుంజుతున్న ఆస్పత్రులు కోకొల్లలు ఉన్నాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో ఇంత జరుగుతున్నా అధికారులకు కనిపించకపోవడం శోచనీయం. పేదలకు ప్రైవేటు వైద్యం అందుబాటులోకి తెస్తేనే వారి జీవితాలు మెరుగు పడతాయని పలువురుఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాలలో ప్రైవేట్ ఆస్పత్రిలలో సామాన్యుడికి అందుతున్న వైద్యం అంతంత మాత్రమే అయినా తప్పనిసరి పరిస్థితుల్లో బతుకు జీవుడా అంటూ బతకడం కోసం తాపత్రయపడుతున్న మనిషి ఆశను అవకాశంగా చేసుకొంటున్నాయి ప్రైవేట్

తరువాయి 4లో..

# చంద్రశేఖర్ నోరు అదుపులో పెట్టుకో

## సత్తా,దమ్ము ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరై మాట్లాడు..గూడూరి
## యర్రగోండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై ,టిడిపి ఇనాచార్జి గూడూరి ఆగ్రహం

**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ జులై 23**



పేదల,సామాన్యుల,చిరుధ్యోగుల, ఆకలిని తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నా అన్నా క్యాంటీన్ల పై ఎమ్మెల్యే హోదాలో ఉండి తాటిపర్తి చంద్రశేఖర్ వ్యంగంగా ,మధ్యతరగతి ప్రజలను అవమానపరిచే విధంగా మాట్లాడటం సిగ్గుచేటని,చంద్రశేఖర్ నోరు అదుపులో పెట్టుకోవాలని నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. మంగళవారం పార్టి కార్యలయంలో జరిగిన పాత్రికేయుల స మావేశంలో ఆయన మాట్లాడారు.అన్నా క్యాంటిన్ల ఏర్పాటు ద్వారా తెలుగుదేశం పార్టి హాయాంలో లక్షలాది మంది పేదల ఆకలిని తీరిస్తే, ఆ క్యాంటీన్లను వైకాపా ప్రభుత్వం తొలగించి పేదల ఉసురు మ ు ా ట క ట్ట క ు ం ద ని అన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు

4



# వేతన బకాయిలు చెల్లించినందుకు నిరసనగా నీటి సరఫరాను నిలుపుదల చేసిన టర్న్ కాక్‌లు

- విద్యుత్ మోటార్ల ఫీజులు తొలగించి,
- స్టార్టర్ బాక్స్ లకు తాళం వేసిన టర్న్ కాక్‌లు.
- మంగళవారం ఉదయం నుంచి కొమరోలు పట్టణంలో నిలిచిపోయిన నీటి సరఫరా.
- తీవ్ర ఇబ్బందులకు గురైన ప్రజలు
- ఫిర్యాదు చేసేందుకు గ్రామ సచివాలయానికి తరలివచ్చిన అధిక సంఖ్యలో ప్రజలు.
- నీటి సరఫరా జరుగక ఇబ్బంది పడ్డ పాఠశాలల్లో విద్యార్థులు దైవ మందిరాలలో భక్తులు.
- గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి ఆదం షఫీ హామీతో నీటి సరఫరా పునరుద్ధరణ.

**కొమరోలు పెన్ పవర్ జూలై 23**

20 మాసాలుగా తమ చెల్లించవలసిన వేతన బకాయిలు మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్న అందుకు నిరసనగా కొమరోలు పట్టణంలోని టర్న్ కాక్ లు మంగళవారం నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేశారు.దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురి అయ్యారు.వివరాల్లోకి వెళితే. ...కొమరోలు గ్రామపంచాయతీ లోని ప్రజలకు విద్యుత్ మోటార్ల ద్వారా నీరు సరఫరా చేసేందుకు ఇద్దరు టర్న్ కా క్ లను టెండర్లపై నియమించారు. కొమరోలు పట్టణంలో వివిధ వీధులలో 18 విద్యుత్ మోటార్లు ఉన్నాయి. వాటిని ఉదయం వేళల్లో స్టార్ట్ చేయడం సాయంత్రం వేళల్లో ఆఫ్ చేయడం తదితర పనులు టర్న్ కాక్ లు చేస్తున్నారు .దీనితో నీరు సరఫరా జరుగుతున్నది. అయితే టెండర్లపై పనిచేస్తున్న ఇద్దరు టర్న్ కాక్లకు గత 20 నెలలుగా వేతనాలు నిలిచిపోయాయి. దీనితో వారు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అనేక పర్యాయాలు పంచాయతీ సర్పంచికి ,పంచాయతీ కార్యదర్శి కి విన్నవించుకున్నప్పటికీ వేతనాలు మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. దీనితో టర్న్ కాక్ ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాయి. అయితే తమకు చెల్లించవలసిన వేతన బకాయిలు చెల్లించనందుకు నిరసనగా టర్న్ కాక్ లు మంగళవారం ఉదయం విద్యుత్ మోటార్లకు

తరువాయి 4లో..

# నెదర్లాండ్ వాటర్ రిజర్వాయర్ ను పరిశీలించిన ప్రకాశం జిల్లా కలెక్టర్

## తమీమ్ అన్సారియా మరియు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, పెన్ పవర్ జులై 23**

దర్శి ప్రజలకు తాగునీరు అందించడమే నా లక్ష్యం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రతి ఇంటికి మంచినీరు ప్రతి ఇంటికి కొళాయి ఇవ్వాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు ఆమె వివరించారు. మంగళవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆర్డిఓ జాన్ ఏరివిన్ , ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ షేక్ మర్దన్ అలీ గారు, ఇ ఇ,ఎ ఎస్ ఎ రామస్వామి , ఎ ఇ చైతన్య , దొనకొండ, ముండ్లమూరు జె ఈ లు అధికారులతో కలిసి దర్శి పట్టణ ప్రజలకు నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు మీరు అందించే నెదర్లాండ్ వాటర్ రిజర్వాయర్ ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిశీలించారు. ఫిల్టర్ బెడ్స్, పైప్ లైన్ లో లీకేజీలపై దృష్టి సారించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కోరారు. రానున్న వర్షాకాలంలో మంచినీరు అందించే లక్ష్యంతో మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని వివరించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దర్శి ఎన్నికల ప్రచారానికి వచ్చిన సమయంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు త్వరలో అందుకు సంబంధించిన బడ్జెట్

తరువాయి 4లో..





# సాగు, తాగునీటి సమస్యలు తీర్చండి

## కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలి
## నియోజకవర్గ సమస్యలపై చంద్రబాబు, లోకేష్ తో చర్చించిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, జూలై 23**

కందుకూరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లను కలిసి విన్నవించారు. మంగళవారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సచివాలయంలో ఇద్దరినీ విడివిడిగా కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. కందుకూరు ప్రాంత రైతుల

తరువాయి 4లో..

# “ఒక్క ఢిల్లీ పర్యటనతో రాష్ట్ర అభివృద్ధికి వేల కోట్లు సాధించిన చంద్రబాబు”

*– తూనుగుంట్ల సాయిబాబా.*

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 23**

ఒక్క ఢిల్లీ పర్యటనతో రాష్ట్రానికి వేలాది కోట్ల నిధులు, పలు ప్రాజెక్టలు సాధించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకర్లతో ఆయన మాట్లాడుచూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో రాష్ట్ర రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు, పోలవరం

తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి

## వేతన బకాయిలు చెల్లించినందుకు నిరసనగా నీటి సరఫరాను నిలుపుదల చేసిన టర్న్ కాక్‌లు





బిగించిన ఫీజులను తొలగించి ,స్టార్టర్ బాక్స్ లకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. దీనితో పట్టణంలో నీటి సరఫరా నిలిచిపోయింది .ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసేందుకు విద్యార్థులు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు . మసీదులలో ప్రార్థనలు చేసేందుకు వెళ్లిన ముస్లిం భక్తులకు నీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లకు గురి అయ్యారు .అదేవిధంగా పలు దైవ మందిరాలకు కూడా నీరు సరఫరా నిలిచి పోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా నీటి సరఫరాను నిలిపివేయడంతో ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. దీనితో పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి ఆదం షఫీ ఇద్దరు టర్న్ కాక్ లను పిలిపించి వారికి మంజూరు కావలసిన వేతనాలు త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో వారు నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీనితో పట్టణ ప్రజలు ఊరట చెందారు.

## చంద్రశేఖర్ నోరు అదుపులో పెట్టుకో

జరుగుతుంటే,అన్నా క్యాంటీన్లలలో తినే పేదలను బిచ్చగాళ్ళతో పోల్చడం,కడుపుకు అన్నం తినే వాడు ఆమాట అనరని ఆగ్రహం వ్యక్తం చేసారు.నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావుగా శాసనసభలో యర్రగొండపాలెం నియోజకవర్గ సమస్యలపై పోరాడాలని,వెలిగొండప్రాజెక్టు త్వరితగతిన నిర్మాణంపై,వలసపోతున్న నిరుపేద దళితుల సమస్యలపై గళం విప్పాలని గూడూరిఎరిక్షన్ బాబు మండిపడ్డారు. రాష్ట్రప్రభుత్వంపై ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నా పథకాలపై ,తప్పుడు ప్రచారం చేస్తు,నోటికి వచ్చినట్లు మాట్లాడితే భవిష్యత్తులో నీపై చర్యలు తప్పవని హెచ్చరించారు.గతంలో కూడా పలు సమావేశాలలో అసంబద్ధ,అబద్ధపు మాటలతో మాట్లాడావని,ఇక్కడ చూస్తు ఊరుకునేవారు ఎవరు లేరని అన్నారు.పులివెందుల ఎమ్మెల్యే మాటలకు తలలూపుతు మాట్లాడితే నీకు ఒరిగేదేమిలేదని,చేతనైతే యర్రగొండపాలెం నియోజకవర్గ సమస్యలపై మాట్లాడు,పోరాడు అన్నారు.మా ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను,సూపర్ సిక్స్ పథకాలను అమలుచేస్తున్నామని,తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజాసంక్షేమ పథకాలను అమలుకు కార్యచరణ రూపొందించిదని అన్నారు.తమ ప్రభుత్వం మీదా అబద్ధపు ప్రచరాలు చేస్తే తీవ్రమైన చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## సాగు, తాగునీటి సమస్యలు తీర్చండి









సాగునీటి అవసరాలు తీర్చే రాళ్లపాడు రిజర్వాయరుకు, సోమశిల ప్రాజెక్టు నుంచి నీరు సక్రమంగా విడుదల కావడం లేదని నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి ఏటా సోమశిల నుంచి 1.5 టీఎంసీల నీరు విడుదల కావాల్సి ఉండగా, కొన్నేళ్ల నుంచి నీటి సరఫరా సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాళ్లపాడు రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండితే ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. తక్షణం రాళ్లపాడు ప్రాజెక్ట్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే కోరారు. మరోవైపు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నుంచి, కందుకూరు నియోజకవర్గానికి ప్రత్యేక కెనాల్ ద్వారా నీటిని తరలించే అవకాశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ను అభ్యర్థించారు. వెలిగొండ తూర్పు ప్రధాన కాలువ నుంచి, ప్రత్యేకంగా కెనాల్ ఏర్పాటు చేస్తే... కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం, వలేటివారిపాలెం, కందుకూరు మండలాలకు సాగు,తాగునీరు అందించవచ్చని చెప్పారు. మూడు మండలాల్లోని 40 చెరువులను కృష్ణా జలాలతో నింపడం ద్వారా, సుమారు 35 వేల ఎకరాలను కొత్తగా సాగులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని వివరించారు. దీనివల్ల తాగునీటి సమస్య కూడా పూర్తిగా తీరుతుందన్నారు. వెంటనే ఈ కెనాల్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియను మొదలుపెట్టేలా చూడాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చంద్రబాబును కోరారు. ఇందుకు సంబంధించిన వివరాలను మ్యాప్ రూపంలో ఇద్దరికీ నాగేశ్వరరావు వివరించారు. నియోజకవర్గానికి ఉపయోగపడే ఈ అంశంపై వెంటనే దృష్టి పెడతామని వారిద్దరూ నాగేశ్వరరావుకు హామీ ఇచ్చారు. అలాగే ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా, కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా నాగేశ్వరరావు విన్నవించారు.

## నెదర్లాండ్ వాటర్ రిజర్వాయర్ ను పరిశీలించిన ప్రకాశం జిల్లా కలెక్టర్



విడుదలపై ముఖ్యమంత్రివర్యులు కలిసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇప్పటికే తెలిపారు. యువ నాయకులు మన మంత్రివర్యులు నారా లోకేష్ మన జిల్లా మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయులు గారు అదేవిధంగా గొట్టిపాటి రవికుమార్ మంత్రుల సహకారంతో దర్శిలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం శ్రమిస్తానని వివరించారు. సమ్మర్ స్టోరేజ్ ద్వారా దర్శి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. వర్షాలు ముమ్మరంగా పడుతూ ఉన్న సమయంలో డ్యాములు కూడా నిండుతున్నాయని సాగర్ డ్యాం ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపాలని కోరారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నింపే లోపు మరమ్మత్తు పనులు పూర్తిచేసి సక్రమంగా కుళాయిలలో మంచినీరు అందెందుకు కృషి చేయాలని సంబంధిత వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. డయేరియా వంటి వ్యాధులు రాకుండా అధికారులు మంచినీరందేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలు కూడా ఈ సీజన్లో తాగునీటిని వేడి చేసి చల్లార్చుకుని తాగాలని ప్రజలను కోరారు ప్రతి ఇంటికి కొళాయి ఇచ్చి ప్రతి గ్రామానికి మంచినీరు అందించాలన్న మన కూటమి లక్ష్యాలు నెరవేర్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తుందని వివరించారు. ఇప్పటికే సంబంధిత మంత్రివర్యులు తో అదేవిధంగా సంబంధిత శాఖల ఉన్నత అధికారులతో చర్చించినట్లు తెలిపారు గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కనీసం తాగునీరు కూడా సక్రమంగా అందించకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు పైపులైన్లను మరమ్మత్తులు లేకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించి రోడ్లు, డ్రైన్లు వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే మా ధ్యేయమన్నారు. దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే దర్శి సమస్యలపై ముఖ్యంగా తాగునీటి సమస్యపై జిల్లా కలెక్టర్ కి వివరించడం జరిగిందని డాక్టర్ లక్ష్మి తెలిపారు. కలెక్టర్ గారు కూడా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ సహకారంతో జిల్లా మంత్రివర్యులు సహకారంతో మన కూటమి ప్రభుత్వంలో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకుందామని గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దర్శి పట్టణ గ్రామాలలో తాగునీటి సమస్య ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన అత్యవసర పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

## “ఒక్క ఢిల్లీ పర్యటనతో రాష్ట్ర అభివృద్ధికి వేల కోట్లు సాధించిన చంద్రబాబు”

నిర్మాణానికి పూర్తి నిధులు,విభజన చట్టంలోని ప్రతి అంశానికి పరిష్కారం, వెనుకబడిన జిల్లాలకు నిధులు మంజూరు, పారిశ్రామికాభివృద్ధికి అతిపెద్ద క్యారిడార్లు నిర్మాణం,రోడ్ల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరుకు ఈరోజు కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి ప్రకటించటం చంద్రబాబు చతురత, రాష్ట్ర అదృష్టం గా సాయిబాబా అన్నారు. కూటమి ప్రభుత్వంలో కేంద్ర రాష్ట్ర పరస్పర సహకారానికి ఈ బడ్జెట్ నిదర్శనమని సాయిబాబా తెలిపారు. విజనరికీ,ప్రిజనరికీ ఉన్న తేడా రాష్ట్ర ప్రజలకు అర్థమైందని అన్నారు.భవిష్యత్ లో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో చెప్పిన హామీలు అన్ని అమలు చేసి, చంద్రబాబు సారథ్యంలో ప్రజలకిచ్చిన మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటదని అన్నారు.

**“ఢిల్లీలో ధర్నా దేనికి అయ్యా జగన్ రెడ్డి?”...:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ విధ్వంసకర పాలనలో విచ్చిన్నమైన రాష్ట్రన్ని పునర్నిర్మాణ%ళి% కోసం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అడుగులేస్తుంటే, కొలువుతీరిన 40 రోజుల్లో ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని, రాష్ట్రలో రాష్ట్రపతి పాలన పెట్టాలని ఢిల్లీలో ధర్నా చేస్తాననటం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడతూ ముఖ్యమంత్రిగా 5 సంవత్సరాలలో రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రత్యేకహోదా కోసం గాని,పోలవరం నిర్మాణం గురించి గాని, బాబాయి హత్య గురించి గాని ఏనాడైనా ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదని సాయిబాబా సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షనేతగా విశాఖ ఎయిర్ పోర్టులో పోలీసు అధికారులను, నేడు అసెంబ్లీ వద్ద పోలీసు అధికారులను బెదిరించడాన్ని జగన్ నైజాన్ని చెబుతున్నదని అన్నారు.జగన్ అధికారం కోల్పోయి 40 రోజులవుతున్నా ఇంకా జీర్ణించుకోలేక ఇలాంటి అసత్య ఆరోపణలతో ప్రజలను నమ్మించాలని చూస్తే, ప్రజలు అమాయకులు కాదని,ప్రజల అభిమతమేమిటో 164 సీట్లులో చంద్రబాబు కూటమిని గెలిపించి,నీ పట్ల ఉన్న వ్యతిరేకతను బహిరంగపరచినా నీకు జ్ఞానోదయం కాలేదా? అంటూ సాయిబాబా ఎత్తిపొడిచారు.ఇంకా నీవేషాలు,నీమాటలు నమ్మే స్థితిలో రాష్ట్రం లేదని,రానున్న రోజుల్లో చంద్రబాబు నాయకత్వంలో పోలవరంనిర్మాణం, అమరావతి రాజధాని నిర్మాణం,రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి ఉపాధి,ఉద్యోగ అవకాశాలతో రాష్ట్ర ఆదాయాన్ని పెంచటం, ఎన్నికల ముందు చెప్పిన హామీల అమలుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మరో 20 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని సాయిబాబా జోశ్యం చెప్పారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, డొక్కు శ్రీనివాసరావులు, కొన్నిపాటి లోకానంద్, మంద్రు శ్రీనివాసరావు, గాత్రం భావన్నారాయణ, వడ్లమూడి నాగేశ్వరరావు, పంచాయతి సభ్యులు వంగర వీరయ్య, ఇస్మాయిల్,వేల్పూరి శ్రీనివాసరావు, షంషుద్దీన్,మున్వర్, మీర్ హుస్సేన్, యార్లగడ్డ పాండురంగారావు,పు నుగుపాటి పున్నారావు,సుబ్బు, ఆదిన తాండవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పురపాలక సంఘంలో పని చేయుచు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం, రూ.2 లక్షలు ఎక్స్ గ్రేషియా, మట్టి ఖర్చులు, అందజేయాలి

**- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు**



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 23**

బాపట్ల పురపాలక సంఘంలో పని చేయుచు చనిపోయిన కార్మికులకు కుటుంబాలకు ఉద్యోగం, రూ.2 లక్షలు ఎక్స్ గ్రేషియా, మట్టి ఖర్చులు, అందజేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు తన్నీరు సింగర కొండ తొ కలసి డిఆర్ఓ బాపట్ల మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ సత్తి బాబు కు వినతి పత్రం అందజేశారు. బాపట్ల పురపాలక సంఘంలో పని చేయుచు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగము, సెంట్రల్ గవర్నమెంట్ జీవో ప్రకారం రూ. 2 లక్షలు ఎక్స్ గ్రేషియా మట్టి ఖర్చులు ఇప్పించాలని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. సుబ్బారావు, డి. మాల్యాద్రి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు తన్నీరు సింగర కొండ మాట్లాడుతూ చుక్కాకుల నాగరాజు భార్య ఈశ్వరమ్మకు, గంధళ్ల చిన్న అంజమ్మ కుమారుడు గంధళ్ల తిరుపతి వెంకయ్యకు, పిన్ని బోయిన నాగరాజు భార్య పిండిబోయిన మల్లేశ్వరి కి ఉద్యోగం కొరకు డిఆర్ఓ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పైన తెలిపిన ముగ్గురు మునిసిపల్ ఉద్యోగ%ళి% చేస్తూ మరణించారని వారి కుటుంబ సభ్యులకు గవర్నమెంట్ జీవో ప్రకారం ఉద్యోగము, ప్రభుత్వం తరపున రావలసిన రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా మట్టి ఖర్చులు ఇప్పించాలని కోరారు. పురపాలక సంఘంలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు సంబంధించిన పిఎఫ్, ఈఎస్ఐ వివరాలు సరిగా లేవని పేర్కొన్నారు. గత సంవత్సరం అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధ కార్మికులకు సంబంధించిన పిఎఫ్ ఈఎస్ఐ వివరాలు పొందు పరిచారన్నారు. కాని బాపట్లలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సంబంధించిన వివరాలు నేటికీ పూర్తి చేయలేదన్నారు. పారిశుద్ధ కార్మికులకు సంబంధించిన పిఎఫ్ ఈఎస్ఐ వివరాలు సాధ్యమైనంత త్వరలో పొందుపరిచి వారికి తగిన న్యాయం చేయవలసిందిగా డిఆర్ఓ ను కోరారు.

# సామాన్యులకు ప్రైవేటు వైద్యం అందని ద్రాక్షేనా..?



ఆసుపత్రులు. సామాన్యుడికి నేటికి అందని ద్రాక్షగానే వైద్యం ఉండడంతో సామాన్యులలో భయంతో నిండిన వైద్యమే అందుతోంది. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లవలసి వస్తే ఆరోగ్యానికి సంబంధించిన ఇన్సూరెన్స్ భద్రత ఉండడం గానీ, లేదా ఆరోగ్య శ్రీ కార్డు ఉంటేనో కొంతపాటి ఊట ఉండే అవకాశం ఉన్నట్టుగా ప్రైవేటు ఆసుపత్ర పనితీరు ఉంది. ఆరోగ్య శ్రీ అందుబాటులో ఉన్న కొన్ని పరీక్షలు ఆరోగ్య శ్రీ పథకంలోకి రావని వాటికి డబ్బు చెల్లిలని పరీక్ష చేయించాలని చెప్పడం, ఆపరేషన్ సమయంలో మత్తు డాక్టర్ కు అదనంగా డబ్బులు ఇవ్వాలని ఆపరేషన్ కు ముందే పేషెంట్ కు రక్తం అవసరం ఉంటుందని, అందుకు సంబంధించి మూడు ప్యాకెట్లను తామే అందుబాటులో ఉంచామని వాటికి కొంతడబ్బు చెల్లించాలని చెప్పడం శోచనీయం. ఆపరేషన్ థియేటర్ నుంచి కబురు రావడంతో చేసేది లేక డబ్బు చెల్లించక తప్పని పరిస్థితి. ఈ విధమైన ధోరణితో పేషెంట్లకు బలహీనతను అవకాశంగా చేసుకొని కొన్ని ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ఉన్న ఆదనంగా డబ్బులు రసీదులు కూడా పేషెంట్లకు ఇవ్వని పరిస్థితి, ఇక ఇన్సూరెన్స్ ఉన్న పేషంట్ వస్తే కన్సల్టేషన్ ఫీజుతో మొదలైన కాసుల పంట. ఆ పేషెంట్ కు ఉన్న ఇన్సూరెన్స్ పరిమితికి సుమారు 10 వేలు మిగిల్చి మిగిలిందంతా స్వాహా చేస్తున్నారు.

ఇదిలా ఉంటే మరి కొన్ని ఆసుపత్రిలో వెళ్లిన ప్రతిసారి కొత్త



మొహాలు కనిపిస్తూ ఉంటాయి, కానీ పేషంటు కూడా డాక్టర్ అర్హత సీనియారిటీ లను అడిగి తెలుసుకునే ధైర్యం చేయరు. కారణం తెల్ల కోటు వేసుకున్న ప్రతివాడు దేవుడు రూపంలో వచ్చిన డాక్టర్ అన్న నమ్మకం. కానీ ఈ మధ్యకాలంలో కొన్ని ఆసుపత్రిలో ఇందుకు భిన్నంగా జరిగిన సంఘటనలు చూస్తే ప్రైవేట్ ఆసుపత్రిలో పనితీరు పై ఆందోళన వ్యక్తం అవుతుంది. అనుమతులు పొందేందుకు ఇచ్చే డాక్టర్ లిస్ట్ లో ఉన్న డాక్టర్లు నామమాత్రమే కనబడుతూ ఉంటారని అర్హత లేని వారికి సైతం తెల్ల కోటు వేసి డాక్టర్లుగా చూపించడంలో కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ సిద్ధహస్తులుగా ఉన్నారు. మరికొన్ని ఆసుపత్రిలో ఒక అడుగు ముందుకేసి కేవలం కన్సల్టేషన్ వరకే అసుపత్రిని రిజిస్టర్ చేయించి, సమీపంలో ఉన్న వేరొక ఆసుపత్రి కాగితాల వరకే పరిమితమైన ఏ రకమైన సిబ్బంది లేని, ఆరోగ్యశ్రీ, ఇన్సూరెన్స్ సదుపాయాలతో కూడిన అనుమతు లను లీజుకు తీసుకుంటున్నారు. ఆ అనుపత్రుల పేరు మీద ఆరోగ్య శ్రీలు, ఇన్సూరెన్స్ లు పొందడమే కాకుండా స్కానింగ్ అల్ట్రాసౌండ్ అనేక సౌకర్యాలు తమ వద్దనే ఉన్నాయని పబ్లిసిటీ చేస్తూ అటు ప్రజలని ఇటు ప్రభుత్వాన్ని బురుడీ కొట్టిస్తున్నారు. ఏ చిన్న జబ్బుకైనా అన్ని టెస్టులు చేయడం, డబ్బులు




గుంజుకోవడం అన్ని హాస్పిటల్స్ లో పరిపాటయింది. రిజిస్టర్ చేసిన ఆస్పత్రిలో ఆపరేషన్ చేసే సదుపాయం లేదు. ఆపరేషన్ చేసే ఆసుపత్రిలో లిస్టులో ఉన్న డాక్టర్లు లేరు. ఇలాంటి అయోమయ పరిస్థితిలో జిల్లాలోని కొన్ని ఆసుపత్రులు కొట్టొచ్చినట్లు కనిపించిన అధికారులు కళ్ళకు ఇవి ఏమీ కనిపించకపోవడం చాలా బాధాకరం.ఇలాంటి పరిస్థితుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సామాన్యుడు బతకాలనే ఆశ ఆసుపత్రుల పాలిట కాసుల పంట గా మారుతుంది. ప్రపంచంలోనే బేరాలు అప్పులు లేని వ్యాపారంగా వైద్యం మారింది. దేనికి తోడు అన్ని హాస్పిటల్స్ లో ఎక్కువ శాతం మెడికల్ షాపులు సైతం వీరికిందే ఉండటం ఇష్టపకారం మందులు రాసి జేబులు నింపుకుంటున్నారు. అవసరం లేకున్నా అనేక రకాల మందులు రాసి జేబులు నింపుకుంటున్నారని విమర్శలు ఎక్కువగా ఉన్నాయి. డాక్టర్లు కోట్లకు పడగలెత్తి పేదలను పీడిస్తూ వారి భయంపై కోటలు నిర్మిస్తున్నారు. ఈ విధమైన ఆసుపత్రులు కొనసాగించవచ్చా అని అధికారులను అడిగిన సందర్భంలో అధికారులు తమ వరకు రిజిస్ట్రేషన్ మాత్రమే ఉంటుందని, మిగిలినవి ఆరోగ్య శ్రీ విభాగం గానీ, ఇన్సూరెన్స్ విభాగం గాని, తమ పరిధిలో లేవని, వాటినిర్వహణ విభాగాల నుంచి అనుమతులు పొంది ఉండవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకే అర్థం కాని పరిస్థితులలో ఆసుపత్రుల నిర్వహణ యదేశ్చగా అడ్డగోలు దోరణిలో ఉంటే సామాన్యులు పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న మదిలో కలుగక మానగదు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పొదిలి మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి



**పొదిలి, వెన్ పవర్ జూలై 23**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ ఎల్ చంద్రశేఖర రెడ్డి కోరారు మంగళవారం నాడు పొదిలిలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ జరిగింది ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ ఇండ్లతోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు ప్రస్తుతం మలేరియా, డెంగ్యూ, డయేరియా, మెదడువాపు లాంటి వ్యాధులు ప్రభలుతున్నందున ప్రజలు వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు వ్యాధులు సోకేందుకు ప్రధానంగా అపరిశుభ్రతే కారణమని ఆయన చెప్పారు అందువల్ల ప్రజలు తమతో పాటు ఇండ్లను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణ, మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు తో పాటు పంచాయితీల కార్యదర్శులు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ఏపీకి సాయం అందించడం సంతోషదాయకం



పెన్ పవర్ స్టాఫ్ కూడా రిపోర్టర

**బాపట్ల జూలై 23:**

అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయించడం మంచి పరిణామం బిజెపి యువమోర్చా రాష్ట్ర ట్రెజరర్ బి కృష్ణ చైతన్య.

## నిరుపేద పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కోరీడ్ సంస్థ.







**కావలి పెన్ పవర్ జూలై 23**

కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ లో ఉచితంగా కావలి చుట్టుపక్కల ప్రాంతాల్లో నిరుపేద విద్యార్థులకు పేదలకు నిరంతరము సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే క్రమంలో మంగళవారం కూడా గ్రామాల్లో నిరుపేద పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 300 మంది చిన్న పిల్లలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్. మాట్లాడుతూ, ఈ సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు. అలాగే సంస్థ వ్యవస్థాపకులు జైపాల్ మాట్లాడుతూ, ప్రతి నిత్యము పేద ప్రజల కోసం ఈ సంస్థ పనిచేస్తుందని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోకోరీడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం.: ఎం టి బాలపాప

**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 23**

ప్రకృతి సంపదగా ఉన్న ఆకులు,అలములతో పంటలను ఆశించు చీడపీడల నివారణకు ప్రకృతి వ్యవసాయం ఎంతగానో దోహదం చేస్తుందని ఎం టీ బాలపాప తెలిపారు.మంగళవారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు క్లస్టర్ పరిధిలోని చింత మోటు గ్రామంలో ఎన్ పి ఎం షాపు నందు మంగళవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను ఆశించే పురుగులను సామూహికంగా నశింప చేసేందుకు దశపర్ణి కషాయం తయారు చేశారు దశపర్ణి కషాయం తయారు చేయుటకు గాను పచ్చిమిరపకాయలు, వెల్లుల్లి,అల్లం,ఆవు మూత్రం,ఆవు పేడ, వేపాకులు,జిల్లేడు ఆకులు గానుగ ఆకులు,ఉమ్మెత్త ఆకులు, ఆకులు,బొప్పాయి ఆకులు,ఆముదపు ఆకులు,మొదలగు 11 రకాల ఆకులతో 100 లీటర్ల దశపరిని కషాయాన్ని తయారు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బాలపాప మాట్లాడుతూ చింతమోటు గ్రామంలోని ఎన్ పి ఎం షాపు నందు పంటలు ఎదుగుదలకు పురుగుల నివారణ కొరకు తెగుళ్ల నివారణ కొరకు చాప బెల్లం ద్రావణం,దశపర్ని కషాయం, బ్రహ్మాస్త్రం,కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం, అగ్నిస్త్రం మొదలగు కషాయాలు అందుబాటులో ఉన్నాయని రైతులందరూ వినియోగించుకుని రైతులను అధిక దిగుబడులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యల్ 2 సునీత,ఐ సి ఆర్ పి ఎస్ లు చందోలు సుశీల,పరిశ ప్రసన్న,రేవతి రైతులు తదితరులు పాల్గొన్నారు.






# అనదికార పొగాకు బారన్‌లు నిర్మించటం పొగాకు బోర్డు చట్ట ప్రకారం నేరం

**కందుకూరు పెన్ పవర్, జూలై 23:**

అనధికారికంగా పొగాకు బ్యారెన్లు నిర్మించడం పొగాకు చట్టం ప్రకారం నేరమని పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు రైతులకు సూచించారు. మంగళవారం పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ లక్ష్మణ రావు కందుకూరు వేలం కేంద్రం 27 ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వారు బోర్డు సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం వారు అనధికార బ్యారన్ ల నిర్మాణం వలన కలిగే నష్టాలు రైతులకు వివరించాలని, అలా నిర్మించడం చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ను దృష్టిలో ఉంచుకొని పొలాలు, బారన్ లు అధిక ధరలకు లీసుకు తీసుకోవద్దని తెలియ చేసారు. అలా చేయడం వలన భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుందని తెలిపారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ విధిగా పచ్చి రొట్ట ఎరువులు విత్తనాలు చల్లాలని దీనివలన నేల సారవంతం అవడమే కాకుండా మంచి నాణ్యమైన పొగాకు పండుతుందని తెలిపారు. అంతే కాకుండా రైతు సోదరులు పొగాకు మండేలను ఎప్పటి కప్పుడు తిరగ తిప్పాలని లేకపోతే పొగాకు దెబ్బతినే



అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని అనదికార బారన్ లు పొగాకు బోర్డు అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని, అలా నిర్మించడం పొగాకు బోర్డు చట్ట ప్రకారం నేరమని



తెలియ చేసారు. అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారు శాకవరం, వీర రాఘవుని కోట, పోకూరు గ్రామాలను సందర్శించి పచ్చి రొట్టా వేసిన పొలాలను పరిశీలించారు. అంతేకాకుండా పొగాకు బారన్ ల కండిషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొగాకు వేలం నిర్వహణ అధికారి రాజగోపాల్ రెడ్డి, రైతు సంఘం నాయకులు తానికొండ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పై భాజపా శ్రేణుల హర్షం



**కందుకూరు పెన్ పవర్, జూలై 23:**

వరుసగా ఏడవ సారి కేంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా రామన్ కు భారతీయ జనతా పార్టీ కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణ బిజెపి కార్యాలయంలో విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ నేడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ భారతదేశాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లడానికి దిశ నిర్దేశం చూపిందని అన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, మధ్యతరగతి ప్రజల, చేతివృత్తి దారుల, మహిళల ఆర్థిక అభివృద్ధికి దారి చూపిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం బారత దేశ అభివృద్దిలో ఒక నమూనా లాగా నిలుస్తుందని గట్టమనేని హరిబాబు తెలిపారు. ఈ బడ్జెట్లో దేశ రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ గరిష్టంగా 4-55లక్షల కోట్లు కేటాయించడం గర్వంగా ఉందన్నారు. మహిళాభ్యుదయం కోసం 3 లక్షల కోట్లు, వ్యవసాయ రంగానికి 1.52 లక్షల కోట్లు, గ్రామాభ్యుదయానికి 2.66 లక్షలకోట్లు కేటాయించడం ద్వారా మోడీ ప్రభుత్వ దూరదృష్టి తెలియజేస్తుందన్నారు. మునిపెన్నడు లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 15,000 కోట్ల రూపాయలు అమరావతి రాజధానికి కేటాయిస్తూ అమరావతి కియింకా అవసరమైతే నిధులు సమకూర్చగలమని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. దేశ ఆహార భద్రత దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పూర్తి చేయుటకు "పోలవరం" పాజెక్టును పూర్తి చేయుటకు సహాయ సహకారాలు అందిస్తామని హామి ఇచ్చారు. గతప్రభుత్వనిర్వాకులు వలన వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కొరకు సహకరిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరం అన్నారు.యీ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాన్నేపల్లి వరప్రసాదరావు, గ్రామీణ అధ్యక్షులు చల్లా వెంకట రాజా, ప్రధాన కార్యదర్శి చుండు మురళి, సీనియర్ నాయకులు జగన్నాదం వైకుంఠం, నవులూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న కావలి ఎంపీడీవోఎస్. శ్రీధర్ బాబు



**కావలి పెన్ పవర్ జూలై 23**

కావలి రూరల్ మండలం కొత్తపల్లి, రాజువారి చింతలపాలెం లో మంగళవారం కావలి ఎంపీడీవోఎస్. శ్రీధర్ బాబు మరియు సిబ్బంది ఆ గ్రామపంచాయతీలో సచివాలయ పరిధిలో పరిశీలించి, అక్కడ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామ ప్రజలు వ్యాధులు రాకుండా కాచి చల్లార్చిన నీరు త్రాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. పారిశుద్యం లోపించకుండా ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే కుష్టు వ్యాధి పై కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి కుమారి పి పరమేశ్వరి పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా బరితెగింపు

### అధికారం,అధికారుల అండ దండలు ఉన్నాయ్ఎవరేం చేస్తారు ?

### చింతలపాలెం లో బరితెగించి యంత్రాలతో ఇసుక తరలింపు

### కాసుల మత్తులో నియంత్రణ యంత్రాంగం

### కళ్ళ ముందే ఇసుక తరలిస్తున్నా ఏమీ జరగనట్టు ఉన్న సెబ్ అధికారులు

**సింగరాయకొండ/ జరుగుమల్లి పెన్ పవర్,జూలై 23 :**

ఎన్ డి ఎ భాగస్వామ్య పార్టీలకు, వారి క్షేత్ర స్థాయి నాయకత్వాలకు రాష్ట్ర నాయకత్వం, ప్రభుత్వ నిర్వహణ లో ఉన్న ముఖ్యమంత్రి ఇసుక మాఫియా చర్యలకు పాల్పడవద్దని దిశా నిర్దేశం చేశారు. నాయకుడు ముఖ్యమంత్రి ఆదేశించినా ఇసుక అక్రమ తరలింపు తవ్వకాల లో మాఫియా కార్యక్రమాలలో ఎవరూ భాగస్వాములు కాకూడదు అని హెచ్చరించినా కొండపి నియోజకవర్గం లో రెచ్చి పోతున్నారు . జరుగుమల్లి మండలం లో రెవెన్యూ, సెబ్ అధికారుల అండ దండలతో పెట్రేగి పోతున్నారు. చింతలపాలెం లో పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇసుక ను యంత్రాల ద్వారా తవ్వి ఇష్టారీతిన తవ్వి తరలిస్తున్న స్థానిక రెవెన్యూ, సెబ్, పోలీస్ యంత్రాంగానికి చీమ కుట్టినట్లు లేదు.కనీసం నియంత్రించాలి అనే ఆలోచన కూడా లేకుండా పోయారు. ఎవరు ఏమనుకున్నా, ప్రభుత్వం ఆదేశించినా కాసులే ధ్యేయంగా యంత్రాంగం వ్యవహారం ఉంది. నాడు అట్లా నేడు ఇట్లా ఎప్పుడయినా మేము ఇంతే మా తీరు ఇదే అన్నట్లు ప్రభుత్వ యంత్రాంగం ఉంది. కలెక్టర్ ఇటీవల కొండపి నియోజకవర్గం లో తనిఖీలు చేసి హెచ్చరించినా క్షేత్ర స్థాయిలో లెక్క చేసే



యంత్రాంగం లేకపోతే ఇక ఇసుకాసురులు, మాఫియా కి అడ్డుకట్ట వేసే వారు ఎవరు? ఇంకా ఎంత కాలం కొండపి నియోజకవర్గం కేంద్రంగా పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇసుక మాఫియా ముఠా ల ఆటలు సాగుతాయి గృహ నిర్మాణ దారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా ఉచిత ఇసుక ఎప్పటికి అందుబాటు లోకి వస్తుంది. ఎన్ డి ఎ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఉచిత ఇసుక విధానం అమలు సాధ్యం అవుతుందా? గృహ నిర్మాణ అవసరాలకు, నిర్మాణ దారులకు, ప్రభుత్వ పనులకు ఉచిత ఇసుక అందుబాటు లోకి వస్తుందా అనేవి మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది.

## మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

### మున్సి పల్ కమిషనర్ చక్రవర్తి



**చీరాల, జూలై 23,పెన్ పవర్ :**

మురుగునీటి సమస్యను శాశ్వ తంగా పరిష్కరిస్తామని,మున్సి పల్ కమిషనర్ చక్రవర్తి హామీ ఇచ్చారు.పట్టణ పౌర సమాఖ్య ఆధ్వర్యంలో, చీరాల రోశయ్య కాలనీలో, మురుగునీటి సమ స్య ను పరిష్కరించాలని, ము నిసిపల్ ఆఫీసువద్ద ధర్నా నిర్వ హించి, కమీషనర్ కి విన్నవించ డంతో, మురుగు నీటి సమస్య ఉన్న ప్రాంతాన్ని, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి, డి.ఈ. ఏస య్య, అధికారులతో కలిసి, మంగళవారం పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలతో కమీషనర్ మాట్లాడుతూ, తక్ష ణమే నిల్వవున్న మురుగు నీ టిని, మోటార్ ఇంజన్ ల ద్వా రా బయటకు పంపిస్తామని, తాత్కాలికంగా మురుగునీరు పొర్లకుండా, కట్టలు వేయిస్తామ ని అన్నారు. వీలైనంత త్వరలో శాశ్వత పరిష్కారం గా దండు బాట వరకు కాల్వలు నిర్మిస్తా మని, మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు.అధికారులతో పాటు, పౌరసంఘాల సమాఖ్య నాయకులు ఎన్.బాబురావు, వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యా నందం, స్థానిక పెద్దలు, ప్రజలు ఉన్నారు.

## ఈ ఓ ఆర్ డి ఆదం షఫీ కి కొమరోలు పంచాయితీ ఇన్చార్జి (ఎఫ్ఎసి )బాధ్యతలు

### ఉత్తర్వులు జారీ చేసిన ఎంపీడీవో. బాధ్యతలు స్వీకరించిన ఆదం షఫీ -పంచాయతీ బాధ్యతలు అప్పగించని కార్యదర్శి సురేష్ కుమార్ పై ,ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించుటకు నిరాకరించిన తిరుమల రెడ్డి పై డిపిఓ కు ఫిర్యాదు.

**కొమరోలు పెన్ పవర్ జూలై 23**

కొమరోలు గ్రామపంచాయతీకి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి గా కొమరోలు ఈ ఓ ఆర్ డి ఆదం షఫీ కి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లుగా ఎంపీడీవో నరసింహారావు తెలిపారు. కొమరోలు గ్రామపంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న కావడి సురేష్ కుమార్ అనారోగ్య కారణంగా ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు సెలవుపై వెళ్లారు. దీనితో కొమరోలు గ్రామపంచాయతీ కి ఇన్చార్జి కార్యదర్శిగా రాజుపాలెం గ్రామ సచివాలయ కార్యదర్శి ఎం తిరుమలరెడ్డికి అదన బాధ్యతలు అప్పగిస్తూ ఎంపీడీవో ఉత్తర్వులు జారీ చేశారు .అయితే ఆయన స్వీకరించక సెలవుపై వెళ్లారని ఎంపీడీవో తెలిపారు .ఇక అనారోగ్య కారణంగా సెలవు పై వెళ్లిన కావడీ సురేష్ కుమార్ కార్యాలయ బాధితులను అప్పగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని దీనితో



గ్రామపంచాయతీలోని సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఎంపీడీవో తెలిపారు. పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు అప్పగించని సురేష్ కుమార్ పై, కొమరోలు పంచాయతీ బాధ్యతలు స్వీకరించినందుకు నిరాకరించిన రాజుపాలెం సచివాలయ కార్యదర్శి తిరుమలరెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లుగా ఎంపీడీవో తెలిపారు. కొమరోలు గ్రామపంచాయతీ పరిపాలన సౌలభ్యం కోసం కొమరోలు ఈ ఓ ఆర్ డి ఆదం షఫీ కి కొమరోలు గ్రామపంచాయతీ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఈనెల 22వ తేదీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు తాను కొమరోలు పంచాయితీకి ఇన్చార్జి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాలని ఈ ఓ ఆర్ డి ఆదమ్ షఫీ తెలిపారు.

## యువత తొందరపాటు చర్యలకు తావివ్వకూడదు

### -వరికూటి గౌతమ్

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 23**

కట్టుపల్లి సుధాకర్ బాబు మరణం ఆ కుటుంబానికి తీరని లోటని వేమూరు వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తనయుడు యువ నాయకులు వరికూటి గౌతమ్ అన్నారు. భట్టిప్రోలు మండల పరిధిలోని దా సరిపాలెం గ్రామని కి చెందిన కట్టుపల్లి చంటి కుమారుడు కట్టుపల్లి సుధాకర్ బాబు(27) హైదరాబాదులో కరెంటు పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్న క్రమంలో ప్రేమ పేరుతో తనని ఎవరో మోసం చేశారని శనివారం హైదరాబాదులో ఉరివేసుకొని చనిపోవడంతో సుధాకర్ మృతదేహాన్ని సొంత గ్రామం అయిన దాసరిపాలెం కు తీసుకురాగా,విషయం తెలుసుకున్న వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తనయుడు వరికూటి గౌతమ్ మంగళవారం దాసరిపాలెం గ్రామంలో సుధాకర్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.సుధరకర్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని మృతుడు సుధాకర్ తల్లిదండ్రులు మతిస్థిమితం లేని వారని కుమారుడు చనిపోయిన సంగతి కూడా తెలియని వారి దయనీయ పరిస్థితి తనను కలచివేచిందని వరికూటి గౌతమ్ అన్నారు.కుమారుడి మరణంతో వారి ఆలనా పాలన దిక్కుతోచని స్థితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులతో చర్చించి సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు.యువత సరైన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలని తొందరపాటు చర్యలు తీసుకుని కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసి మనోవేదనకు గురి చేయకూడదని తెలిపారు.సుధాకర్ అంతిమయాత్రలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు.



# పేద విద్యార్థినికి వాకర్స్ అసోసి యేషన్ ఆర్థిక చేయూత



**చీరాల, జూలై 23,పెన్ పవర్**

చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం. హైస్కూల్ వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో, నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమా లలో భాగంగా, పేద విద్యార్థిని చదువు నిమిత్తం ఆర్థిక చేయూ తను అందించారు. కొత్తపేట జె డ్.పి.హైస్కూల్ నందు, 2023- 24 సంవత్సరంలో, 10వ తరగ తిలో 567 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ వచ్చి, ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటి లో ఫ్రీ సీట్ సంపాదించి, ఒంగోలు క్యాంపస్ లో చేరబోతున్న, తండ్రి లేని ని రుపేద విద్యార్థిని, పెండెం హేమ లక్ష్మి చదువు నిమిత్తం, ఎన్. ఆ ర్.అండ్ పి.యం.హైస్కూల్ గ్రౌం డ్ నందు వాకింగ్ అసోసియేష న్ సభ్యుల సహకారంతో, రూ.15వేలు ఆర్థిక సహాయం అంద జేసి, భవిష్యత్ లో ఉన్నత శిఖ రాలు అందుకోవాలన్న ఆకాంక్ష ను వ్యక్తం చేశారు. పొట్టి కృష్ణ మూర్తి శ్రీకృష్ణ గోశాలకు తవు డుకు దేవకి సుబ్బారావుకి, అ సోసియేషన్ సభ్యులు వెయ్యి రూపాయలు అందజేశారు. కా ర్యక్రమంలో అసోసియేషన్ అ ధ్యక్షులు పోలుదాసు రామకృ ష్ణ, సెక్రటరి చారుగుళ్ళ గురుప్ర సాద్, గౌడవర్తి సుధాకరరావు, గుర్రం బదరీనాథ్, వలివేటి మురళీకృష్ణ, అమరా వీరాంజ నేయులు, వెంకటస్వామి, తిరు పతిరావు, నారాయణమూర్తి, శివ, శ్రీనివాసరావు, వాకింగ్ అ సోసియేషన్ సభ్యులు, విద్యా ర్థిని బాబాయి తదితరులు పా ల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధిపై బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు ప్రకటించడం హర్షనీయం**

**ఏపీకి 5 సంవత్సరాలలో బిజెపి సహకారం పూర్తిస్థాయిలో ఉంటుంది**

**బిజెపి నాయకుడు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్**



**పెన్ పవర స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 23:**

ఏపీ అభివృద్ధి పై బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని భారతీయ జనతా పార్టీ నాయకుడు,మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ సమావేశాలలో తలపెట్టిన బడ్జెట్ సమావేశంలో ఏపీ రాజధాని అభివృద్ధికి 15 వేల కోట్లు రూపాయలు మంజూరు చేస్తున్నామని,అవసరమైన నిధులను మరింత మంజూరు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు.గత ఐదు సంవత్సరాల పాలనలో అభివృద్ధిలో వెనకడుగులో ఉన్న ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు ఐదు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెప్పడం సంతోషనియమన్నారు. సాధ్యమైనంతవరకు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని,అదేవిధంగా రాయలసీమ,ఉత్తరాంధ్ర,ప్రకాశం అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించరన్నారు. విశాఖ-చెన్నై ఓర్వకల్లు-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ కు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని, ఉద్యోగాలు,నైపుణ్య అవకాశాలు కల్పించేందుకు పూర్తిస్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్రధానంగా విభజన చట్టానికి కట్టుబడి ఉండడంతో పాటు ఏపీలో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోటి మంది నిరుద్యోగులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వెళుతుందని తెలిపారు.

## పొదిలిలో ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు



**పొదిలి, పెన్ పవర్ జులై 23**

పొదిలి ఆర్టీసీ డిపోలో యాజమాన్యం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నందుకు నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 9 వ రోజుకు చేరుకున్నాయి ఈరోజు జరిగిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో యూఎన్ రావు, ఎం జె జిలాని, ఐ ఎస్ రావు టి గంగయ్య అనే కార్మికులు కూర్చున్నారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ పొదిలి ఆర్టీసీ డిపోలోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టినప్పటికీ యాజమాన్యం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు ఈ సంఘటన వల్లనే పొదిలి డిపో యాజమాన్యానికి కార్మికుల పట్ల గల ప్రేమానురాగాలు తేటతెల్లమవుతున్నాయని వారు విమర్శించారు ఇప్పటికైనా పొదిలి ఆర్టీసీ డిపో యాజమాన్యం తన మొండి వైఖరిని విడనాడి కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఒంగోలు ఆర్టీసీ డిపోలకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు ఈ కార్యక్రమంలో పొదిలి ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్.కె ఖాదర్ భాష, షేక్ జిలాని, ఎస్ బాజీ గిద్దలూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి తిరుపతయ్య, ఎస్ కే జాఫర్, ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ శాస్త్రి, కనిగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సుందరం తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండ విమానాశ్రయాన్ని సందర్శించిన కలెక్టర్ తమిమ్ అన్సారియ



**దొనకొండ, పెన్ పవర్ జూలై 23**

దొనకొండ లో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియ, విస్తృత పర్యటనలో భాగంగా దొనకొండ విమానాశ్రయమును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జాన్ ఇర్విన్ మరియు దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి దొనకొండ తాసిల్దార్ కే సుజాత, మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్, అధికారుల సమక్షంలో విమానాశ్రయాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. దొనకొండ లో ముందుగా నాయకులు కలిసి పూలమాలలతో శాలువాలతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారి మరియు మండల అధికారుల సమక్షంలో దొనకొండ విమానాశ్రయాన్ని సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా అధికారులను క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అర్జీ రూపంలో వినతి పత్రాలను పలు సమస్యలపై ఇవ్వటం జరిగింది. వెంటనే అధికారులను పిలిచి సమస్యను పరిష్కరించేందుకు దోహదపడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయాన్ని సందర్శించడమైనదని ఇందులో భాగంగా విస్తీర్ణం వివరాలు అభివృద్ధి చేసేందుకు అనుగుణంగా ఉంటుందా అనే అంశంపై సాధారణ విసిటింగ్ లో భాగంగా దొనకొండ కు రావటం జరిగిందని అయితే అధికారుల సమక్షంలో వివరాల అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్, మండల తాహసిల్దార్ కే, సుజాత, మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు కృషి ఫలితంగానే రాష్ట్రానికి ప్రత్యేక నిధులు

**కేంద్ర బడ్జెట్లో ఏపీకి నిధుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు : మస్తాన్ షరీఫ్ ,సముద్రం**



**బెల్లంకొండ పెన్ పవర్ ప్రతినిధి జూలై 23**

ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, సంప్రదింపుల ఫలితంగానే ఎన్నో ఏళ్ల తర్వాత రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లోనే ప్రత్యేక నిధుల కేటాయింపులు జరిగాయని హర్షం వ్యక్తం చేశారు తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు. పి ఎస్ కె మస్తాన్ షరీఫ్ బెల్లంకొండ గ్రామ సర్పంచ్ సముద్రం కేంద్ర బడ్జెట్లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు . అయిదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చూపిన అసమర్థతకు, చంద్రబాబు అనుభవం, ముందు చూపునకు ఇదే నిదర్శనమన్నారాయన. కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, కేంద్రంలో పదవుల కన్నా రాష్ట్రాభివృద్ధి మాత్రమే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటలకు అర్థం కూడా ఇప్పుడు అందరికీ అర్థం అవుతోందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వారాల వ్యవధిలోనే వచ్చిన కేంద్ర బడ్జెట్ నుంచి అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో వెనకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ, పారిశ్రామిక నడవా అభివృద్ధికి తోడ్పాటు సాధించడం అభివృద్ధిపై తమకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు . ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారాయన. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు ప్రయత్నాలకు ఇది ట్రైలర్ మాత్రమే అని, రానున్న అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్ను అన్నింటా అగ్రస్థానంలో నిలపడమే ఆయన లక్ష్యమన్నారు . ముఖ్యమంత్రిగా దిల్లీ వెళ్లేటప్పుడు రాష్ట్రానికి ఏం తేవాలి? అందుకోసం ఎలా ప్రయత్నించాలి? నిధులు పథకాలు ఎలా సాధించుకోవాలి? అనే అంశాలపై జగన్ ఇకనైనా చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడం, తర్వాత ప్రజలు అందించిన అద్భుతమైన ఆధిక్యాలతో ఇదంతా సాధ్యమైందన్నారు ఐదేళ్ల తర్వాత కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రత్యేకమైన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ కలిసి రావాలని, అందరం కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జానీ. జబ్బర్ .పిచ్చయ్య. రహీం .రసూల్. ఎమ్మెస్ కే సుభాని గుంటూరు సాయి. జవాజి పాపయ్య. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.

**గంజాయి ఇతర మత్తు పదార్థాలను కట్టడి చెయ్యడానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం.**

**ఎవరైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం -జిల్లా ఎస్పీ తుషార్ దూడి**



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 23**

మహిళలు చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నేరాలను నియంత్రించడానికి జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. జూలై 23న మంగళవారం ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని నిర్మానుష్య ప్రదేశాలలో, ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహించి, అనుమానిత ప్రదేశాలలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి, గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను, నిల్వలను, వినియోగాన్ని అరికట్టడానికి, ఆకతాయిల ఆగడాలను కట్టడి చెయ్యడానికి ఈరోజు జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది పగటి పూట గస్తీ నిర్వహించడం జరిగిందన్నారు. నిర్మానుష్య ప్రదేశాలలో, ఆకతాయిలు ఎక్కువగా ఉండడానికి, నేరాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది విస్తృతంగా గస్తీ నిర్వహించారని తెలిపారు. ప్రధాన కూడళ్ళలో, పాఠశాలలు, కళాశాల వద్ద, ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా మహిళల పట్ల, చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరంగా తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసిన, కలిగి ఉన్న విక్రయించిన అట్టి వారిపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారు వాటి బారి నుండి బయట పడాలనే ఉద్దేశం ఉంటే పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. అటువంటి వారికి రీహాబిలిటేషన్ సెంటర్ లకు పంపి కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ఆంధ్ర ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా కేంద్ర బడ్జెట్, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి,పెన్ పవర్ జూలై 23**

రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైంది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్లోని నోడ్లకు ప్రత్యేక సాయం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు.

# వికసిత ఆంధ్ర - వికసిత భారత్‌ను స్పృశించిన కేంద్ర బడ్జెట్ 2024-25

***- బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ***



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 23 :**

వికసిత ఆంధ్ర దిశగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులు ఆహ్వానిస్తున్నాం, ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ బడ్జెట్ ఉత్పాదకత, ఉపాధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలు మరియు సంస్కరణలు అనే తొమ్మిది అంశాలలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.యువత, మహిళ, గ్రామీణ మరియు వ్యవసాయ రంగాలకు మరియు మధ్య తరగతి ప్రజలకు ఊతం ఇచ్చే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కోసం రాజధాని అమరావతి నిర్మాణానికి ఈ సంవత్సరం 15000 కోట్లు రూపాయలు కేటాయించడం ఆనందదాయకం.పోలవరం నిర్మాణానికి అవసరమైన పూర్తి నిధులను సమకూరుస్తామని ఆర్థిక మంత్రి తెలియజేశారు. పోలవరం దేశానికి ఆహార బాండాగారమని చెప్పటం ద్వార పోలవరం ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వం చాటిచెప్పింది. ప్రకాశం జిల్లా ను రాయలసీమ మరియు ఉత్తరాంధ్రతో కలిపి వెనకబడిన జిల్లాగా పరిగణించి సహాయం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి తెలియజేయడం శుభపరిణామం.కొప్పర్తి మరియు ఓర్వకల్లు పారిశ్రామిక నోడుల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు సమకూర్చడం ద్వారా రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర ప్రజలకు ఉపాధి అవకాశాలు రావడానికి ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది.పూర్వోదయ కింద తూర్పు భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కి స్థానం.పైన తెలిపిన అంశాలతో నిమిత్తం లేకుండా రైల్, రోడ్, విమానాయ, నౌక, పరిశ్రమ, ఆహార, ఆరోగ్య, వ్యవసాయ తదితర రంగాలలో ఆయా కేంద్ర ప్రభుత్వం శాఖల నుండి మన రాష్ట్రానికి మేలు జరుగుతుంది.బడ్జెట్ 2024 - 25 వికసిత భారత్ దిశగా సమ్మిళిత అభివృద్ధి వైపు అడుగులు వెస్తుందన్నారు.యువత కోసం : ?2 లక్షల కోట్ల వ్యయంతో 5 సంవత్సరాలలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం మరియు ఇతర అవకాశాలను సులభతరం చేయడానికి 5 పథకాలు రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వార నడుం బిగించింది. 500 అగ్రశ్రేణి సంస్థల్లో కోటి మంది యువతకు ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పనకు ప్రణాళిక పొందుపరచారు. మహిళ సాధికారత వర్క్ ఫోర్స్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లతో పాటు నైపుణ్య అభివృద్ధి కోసం ప్రభుత్వం పరిశ్రమతో జతకట్టి మహిళలకు తర్ఫీదు ఇవ్వడానికి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇంకా, ఈ పరిశ్రమ- ప్రభుత్వ భాగస్వామ్యం మహిళల-నిర్దిష్ట నైపుణ్య కార్యక్రమాలను ప్రారంభించడంతోపాటు మహిళల నేతృత్వంలోని ఏస్ హెచ్ జి సంస్థలకు మార్కెట్ యాక్సెస్ను ప్రోత్సహిస్తుంది. లాక్ పతి దీదీలుగా మహిళలను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తుంది.వ్యవసాయ మరియు వ్యవసాయ ఆధారిత రంగానికి 1.27 లక్షల కోట్లు ఈ బడ్జెట్ లో కేటాయింపులు జరిగాయి. ఈ బడ్జెట్ లో వ్యవసాయ మరియు గ్రామీణ పరిశ్రమల కోసం స్టార్టప్లకు నాబార్డ్ నిధులు సమకూర్చడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఎన్ ఎ ఎం కింద 1,361 మండీల ఏకీకరణ ద్వారా రైతుల ఉత్పత్తులకు ?3 లక్షల కోట్ల వ్యాపార నిర్వహణకు సులభతరం అయ్యిందన్నారు.ఆక్వాకల్చర్ ఉత్పాదకతను పెంపొందించడం, ఎగుమతులను రెట్టింపు చేయడం మరియు మరిన్ని ఉద్యోగావకాశాలను సృష్టించడం లక్ష్యంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును ముమ్మరం చేయడానికి ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది. పీఎం కిసాన్ కింద, 11.8 కోట్ల మంది రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతుంది. ఇంకా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా 4 కోట్ల మంది రైతులు పంటల బీమా కవరేజీని అందించడానికి.గ్రామీణ ఉపాధి హామీ పథకం కోసం 86,000 కోట్లు కేటాయింపులు జరిగాయి, మొత్తం గ్రామీణ అభివృద్ధి కోసం 1.85 లక్షల కోట్లు కేటాయించారు. భారతదేశం అంతటా సగటున వేతనం రోజుకు ?28 పెరుగుదల మరియు 2024-25 సంవత్సరానికి సగటు వేతనం రోజుకి ?289, ?? 23-24 5 ?261.ఉద్యోగ మరియు మధ్య తరగతి ప్రజల కోసం ఉద్యోగులకు ఆదాయపన్ను జీతం నుండి మినహాయించి స్టాండర్డ్ డిడక్షన్ ?50,000 నుండి 275,000కి పెంచడం జరిగింది. ఆదాయపన్ను స్లాబులు మార్పుల వల్ల 17,500 సివింగ్స్ కి ఆస్కారం ఏర్పడిందన్నారు. పెన్షనర్లకు కుటుంబ పెన్షన్పై మినహాయింపు ?15,000/- నుండి ?25,000/- కి పెంచబడింది. పీఎం ఆవాస యోజన క్రింద పట్టణ గృహాలకు 2.2 లక్షల కోట్ల ప్రోత్సాహం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో 1 కోటి పట్టణ పేద మరియు మధ్య తరగతి కుటుంబాల గృహ అవసరాలను పరిష్కరిస్తామని ప్రకటించారు, ఇది ఇప్పటికి పూర్తి చేసిన 3 కోట్ల గృహాలను అదనంగా చౌకగా మారిన వస్తువులు ద్రవ్యోల్బణం అదుపులో ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు, రాబోయే సంవత్సరంలో 4.5% కి నియంత్రణ చేయడానికి చర్యలు తీసుకున్నారు. మొబైల్ ఫోన్లు, మొబైల్ ఛార్జర్లపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 15 శాతానికి తగ్గించారు.క్యాన్సర్ మందులు మూడు అదనపు క్యాన్సర్ చికిత్స ఔషధాలకు కస్టమ్స్ సుంకం నుండి మినహాయింపు ఇవ్వబడింది. సౌరశక్తి భాగాలు సౌరశక్తికి సంబంధించిన భాగాలపై కస్టమ్సన్ను డ్యూటీ ఉండకూడదని ప్రభుత్వం ప్రతి పాదించిందని బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ తెలిపారు.

## మాపై అక్రమ కేసు బనాయించారు

**పొదిలి దేశం నాయకుల ఆవేదన**



**పొదిలి, పెన్ పవర్ జూలై 23**

గత ప్రభుత్వంలో మాపై అక్రమ కేసు బనాయించారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పారు మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కేసు నిమిత్తం స్థానిక కోర్టుకు హాజరయ్యారు అనంతరం దేశం నాయకురాలు డాక్టర్ స్వర్ణ గీత మాట్లాడుతూ తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును జగన్ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేశారన్నారు అందుకు నిరసనగా తాము పొదిలిలో కొవ్వొత్తులతో శాంతియుతంగా ప్రదర్శన జరిపామని అయినప్పటికీ పోలీసులు తమ మీద అక్రమంగా కేసు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కేసులో ముద్దాయిలైన డాక్టర్ గీతతో పాటు డాక్టర్ ఇమాంస, మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుద్దూస్, షేక్ గౌస్ బాషా దివ్వెల మురళి తదితరులు కూడా మాట్లాడారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న గరికపాటి వెంకట్







**దర్శి ,పెన్ పవర్ జూలై 23**

దర్శి పట్టణ గడియార స్తంభం కూడలి నందు ఆంధ్రరాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహించిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్. ఇందులో భాగంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి పూర్తి స్థాయిలో నాయకులకు మరియు కార్యకర్తలకు తెలియజేసిన వెంకట్ దర్శి నియోజకవర్గం రాష్ట్ర స్థాయి లో మొట్టమొదటి స్థానంలో ఉండే విధంగా సభ్యత్వాల భారీ సంఖ్యలో జరగాలిని వెంకట్ పార్టీ శ్రేణులను కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అభిమానులు, నాయకులు , కార్యకర్తలు మరియు వీరమహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ కలిసిన నాయకుడు వేణు గోపాల్



**కావలి పెన్ పవర్ జులై 23**

మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన డోల శంకర్ను రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ గా నియమించినందున మత్స్యకార నాయకుడు వేణుగోపాల్ అభినందనలు తెలిపారు. అనంతరం మంగళవారం విజయవాడలోనే కమిషనర్ ఛాంబర్ కార్యాలయంలో మత్స్యకార నాయకుడు వేణుగోపాల్ మత్స్యకార కమిషనర్ డోలాశంకరనీ కలిసి పుష్పగుత్యాన్ని అందించి అభినందనలు తెలిపారు. అనంతరం వేణు గోపాల్ మాట్లాడుతూ, ఐఓఎఫ్ఎస్ అధికారి మస్యశాఖ సంచాలకులుగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన డోలా శంకరును నియమించడం అభినందనీయమని మత్స్యకారుల అవసరాలను వారి పరిస్థితులను పూర్తిగా అవగాహన కలిగిన వ్యక్తికి సమర్ధవంతునికి ఈ పదవి వలన మత్స్యకారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## స్థానిక మున్సిపల్ వార్డు 30లో విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఏఈ వసంతరావు

**కావలి పెన్ పవర్ జూలై 23**

కావలి పట్టణంలో స్థానిక 30 వ వార్డులో వార్డు ఇన్చార్జి ఆధ్వర్యంలో పట్టణ విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ వసంతరావు వార్డులో సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే ఏ ఈ వసంతరావు స్పందించి అక్కడ పరిస్థితులను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం లైన్మెన్ ను పిలిపించి విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యలు ,విద్యుత్ స్తంభాలనునుండి గృహాలు దగ్గరకు వచ్చే వైర్లు కింద పడిపోవడం, సమస్యలు గుర్తించారు. అనంతరం వార్డు ప్రజల సమక్షంలో ఏఈ వసంతరావు పనులు ప్రారంభించి, అక్కడ ఉన్న పిచ్చి మొక్కలను, కంప చెట్లను ఖాళీ స్థలాల్లో మొలిచిన చెట్లను వలన పాములు, ఎలుకలు తిరుగుతూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని గ్రహించిన ఏ ఈ వసంతరావు అక్కడ పరిస్థితులను చక్కబెట్టడం జరిగింది. అనంతరం వార్డు ప్రజలు ఏఈ వసంతరావుని ని వార్డు ఇంచార్జ్ వేణుగోపాలను అభినందించారు.



## విస్తృత జ్వరసర్వే చేపట్టిన గిద్దలూరు పట్టణ వైద్యాధికారి డాక్టర్. షరీఫ్



గిద్దలూరు, పెన్ పవర్ జూలై 23

ఇటివల కురిసిన వర్షాలకు జ్వరాలు విజృంభనను నివారించేందుకు స్థానిక అర్బన్ కాలనీలో ఎస్.టి.కాలనీలో దోమల నివారణ చర్యలను గిద్దలూరు పట్టణ వైద్యాధికారి స్వయంగా మంగళవారం పర్యవేక్షించారు. ఇంటింటా తిరిగి వారి ఆరోగ్య పరిస్థితి ' తాగునీటి నాణ్యతను పరిశీలించారు. వర్షపు నీరు నిలవ ఉన్న చోట దోమల నివారణ మందులు, స్ప్రే వేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ సకాలంలో సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపు నీరును' ఇంట్లో నీటిని ఎక్కువగా నిలువ ఉండకుండా చేయాలని చేతులు ప్రతిరోజు పరిశుభ్రంగా కడుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులను నివారించవచ్చని జ్వరాల పట్ల అజాగ్రత్త వహించవద్దని డయేరియా నుంచి కూడా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని వర్షాకాలంలో చికున్‌గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువని ప్రజలు సురక్షితంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేసారు. పట్టణంలో ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చిన ముందుగా గిద్దలూరు పట్టణ వైద్య అధికారులు డా. షరీఫ్, డా. భార్గవ్ ల దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్దిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు



దర్శి, పెన్ పవర్ జులై 23:

పేస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ దర్శి మాజీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు మద్దిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్ది శెట్టి శ్రీదర్ కి పేస్ విద్యాసంస్థల ఆధ్యాపకులు మరియు దర్శి ముండ్లమూరు మండలాల నాయకులు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ జూలై 23

ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లా జాబితాలో చేర్చినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు డా. ముక్కు ఉగ్రనరసిం హారెడ్డి, కందుల నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లా ఎంతో గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి అన్నారు.

## కనిగిరి విద్యుత్ షాక్ ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి తీవ్ర దిగ్భ్రాంతి

పెన్ పవర్, జులై 23 అద్దంకి

ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పునుగోడులో విద్యుత్ షాక్ తో ముగ్గురు యువకులు మృతి చెందడం పట్ల రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో యువకులు చనిపోవడం తనను కలిచివేసిందని పేర్కొన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకి ప్రభుత్వం తరఫున నష్ట పరిహారం చెల్లిస్తామని, అన్ని విధాలా అండగా ఉంటామని ఇది శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాదులు కుష్ఠ రోగాల పట్ల అవగాహనాకార్యక్రమం







పొన్నలూరు పెన్ పవర్ జులై 23

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న లెప్రసీ సర్వే, ఫీవర్ సర్వే లో భాగంగా పొన్నలూరు మండలంలోని అన్ని గ్రామాల్లో లెప్రసీ సర్వే ఇంటింటా జరుగుతున్నది ప్రతి ఇంటిలోని ఆడువారిని ఆశా కార్యకర్త మగవారిని మగ వాలంటీర్ అనుమానపు మచ్చల కోసం పరీక్ష చేసామని డాక్టర్ రవి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగి రంగులో ఉండే మచ్చలు,చర్మానికి ఉబ్బిత్తుగా ఉండే మచ్చలు, పొడలు, పోలుసులు గా ఉండే మచ్చలు,స్పర్శ జ్ఞానం తెలియని మచ్చలు,చర్మం పై జిడ్డుగా ఉన్న మచ్చలు, చెవులకు ముఖం మీద బుడిపెలు ఉన్న యెడల అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు తెలియజేసి అవసరమైన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని., లెప్రసీ నిర్ధారణ అయినట్టయితే ఉచితంగా ఆరు నెలల నుంచి తొమ్మిది నెలల పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పొన్నలూరు వారు ఉచిత వైద్యం అందిస్తారని డాక్టర్ గారు తెలియజేశారు. ఇంటింటి సర్వే తో పాటు స్కూళ్లలో ఉన్న పిల్లలందరికీ అవగాహన కల్పించి అనుమానపు మచ్చలు ఉన్న వారిని పరీక్షిస్తున్నారు. మండలంలోని గ్రామాలలో ఫీవర్ సర్వేలో భాగంగా నీటి నిల్వలు ఉన్న ప్రతి చోట ఆ ఇంటిలోని వ్యక్తులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇంటి ఆవరణలో తొట్లు, వాడకుండా ఉన్న టైర్లు లలో నీటి నిలువలు ఉంటే వాటిని వెంటనే పారబోయించి అవగాహన కల్పిస్తున్నారు. ఇలా జాగ్రత్తగా ఉంటే డెంగి జ్వరాలు మన దరిదాపుల్లోకి రావని వైద్యాధికారి డాక్టర్ రవికిరణ్, డాక్టరు కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎమ్మెల్యే హెచ్ పి లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ భవనానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీలించారు





పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై23

బాపట్ల జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కలెక్టరేట్ కొనసాగుతున్న ప్రాంతం 57.17 ఎకరాల విస్తీర్ణంలో ఉందని కలెక్టర్ కు అధికారులు వివరించారు. కలెక్టరేట్ పరిధిలోని భూమికి సంబందించిన దస్త్రాలు, మ్యాప్ లను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కలెక్టరేట్ భవనం 57 ఏకరాలలో విస్తరించి ఉండటంతో ఆ భూమి సరిహద్దులలో ఆయన పర్యటించారు. తదుపరి ప్యాడిసన్ పేటలో ఖాళీగా ఉన్న 54.16 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. అనంతరం మూలపాలెంలోని వైద్య కళాశాల భవనం వద్ద ఉన్న భూమిని ఆయన పరిశీలించారు. కర్లపాలెం సత్యవతి పేటలోని తాటితోపు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ రవీందర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి నిధుల కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన దారపనేని

పెన్ పవర్ పామూరు జూలై 23



ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రాష్ట్రానికి మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధుల కేటాయింపు పై కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. 15 వేల కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణం, త్వరలోనే పోలవరం పూర్తి చేస్తామని, రాష్ట్రంలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రివర్యులు నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రసంగించడం పట్ల పార్లమెంట్లో హర్షద్వానాలతో సభ దద్దరిల్లిందని దారపనేని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కలలుగన్న రాజధాని, అభివృద్ధికి తన వంతు కృషిచేసిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల శంఖారావం కనిగిరి నుండి పూరించిన చంద్రబాబు నాయుడు పశ్చిమ ప్రాంతం లో వెనుకబడ్డ కనిగిరి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటానని చెప్పిన మాట నిలబెట్టుకున్నారని దారపనేని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాయలసీమలోని మూడు జిల్లాలు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా ను ప్రత్యేక ప్యాకేజీతో అభివృద్ధి జరుగుతుందని, అందులో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో కనిగిరి ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, కనిగిరి ప్రాంత అభివృద్ధే ఉగ్ర నరసింహారెడ్డి లక్ష్యమని దారపనేని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ కేటాయించిన అత్యధిక నిధులు హర్షణీయం

*బిజెపి కనిగిరి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కొండశెట్టి వెంకట రమణయ్య*



పెన్ పవర్ పామూరు జూలై 23

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షనీయమని వెంకటరమణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ నుండి విడిపోయిన తరువాత రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు రాజధాని నిర్మాణం కోసం ఒకేసారి భారీ బడ్జెట్ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు రుణపడి ఉంటారని కేంద్రం సముచిత ఆలోచనతో అన్ని రంగాలకు బడ్జెట్ను అందించిందని దేశవ్యాప్తంగా రైతాంగానికి, యువతకు, చిరు వ్యాపారులకు, వివిధ రంగాలలో పనిచేయు ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. విభజన హామీలు రాజధాని అవసరాన్ని గుర్తించి ప్రత్యేక ఆర్థిక సాయం అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు ప్రత్యేక సాయం అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపుజఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరంజభారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైందిజఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయంజహైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులుజకొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు విభిన్న ఏజెన్సీల సహకారంతో నిధులు సమకూర్చుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలియజేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు,అభినందనలు తెలియజేస్తున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పామూరు మండల అధ్యక్షులుజాజం చిన్న సుబ్బయ్య,ఉమ్మడిశెట్టి శ్రీను,చామల శ్రీనివాసులు రెడ్డి,బరోతు గణేష్, ద్రోణాదుల వెంకటచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్లో వరాలు

-ఆంధ్రుల కలలు నెరవేరాయి.
-చంద్రబాబు కృషి ఫలించింది.
-జిల్లా కార్యదర్శి అనురాధ.

భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 23

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు వరాల జల్లు కురిపించిందని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి ఫలితంగా ఆంధ్రుల కలలు నెరవేరి, రాజధాని అమరావతికి రూ 15 వేల కోట్ల సాయం అందించటమే గాక, అవసరాన్ని బట్టి అదనపు నిధులు కూడా సమకూర్చనున్నట్లు ఆర్థిక మంత్రి పార్లమెంట్లో తెలియపరిచారని ఇది ఆంధ్రుల ఆనందానికి హద్దులు ఉండవని ఆమె పేర్కొన్నారు. పోలవరం త్వరగా పూర్తి చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం సంపూర్ణ సాయం అందిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం ఆనందమన్నారు. రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ



కింద నిధులు సమకూర్చటం రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి ఫలితం అన్నారు. ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన తరువాత, మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో ఊపిరి రాష్ట్రానికి పూర్వ వైభవం సాధించే దిశగా ఆంధ్ర పురోగమిస్తుందని,మనకు దేవుళ్ళు ఉన్నారు. మన రాష్ట్రానికి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి లు ఉన్నారని ఇక అంతా మన రాష్ట్రానికి మంచే జరుగుతుందని అనూ రాధ ఆశాభావం వ్యక్తం చేశారు. 20 ఏళ్ల తరువాత కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక కేటాయింపులు జరగటం చంద్రబాబు నాయుడు-అటల్ బిహారీ వాజ్ పాయ్ మ్యాజిక్ మళ్ళీ రిపీట్ అయిందని అనురాధ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలంగా ఉంచుకొని తెలుగోడు కాలర్ ఎగరేసే విధంగా ఉండాలని అనురాధ ఆశాభావం వ్యక్తపరిచారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధులు



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ జూలై 23

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక నిధులు కేటాయించినటు వంటి భారతప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్ కు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులురెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉందని, ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు ప్రకటించారని, అంతేకాకుండా అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేస్తామని, అలానే పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయడానికి ఏపీ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రకాశం రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విడుదల చేస్తామని , విశాఖ- చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్- బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించామని కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు అని అన్నారు.

## అమరావతికి మహర్దశ బీజేపీ మోర్చా అధ్యక్షులు పెరికే లక్ష్మణ్



పొన్నలూరు పెన్ పవర్ జులై 23.

ప్రధానమంత్రి నరేం ద్ర మోడీ 15,000 వేల కోట్లు అమరావతి నిర్మాణా నికి కేంద్ర బడ్జెట్ లో కేటాయిం చడం ద్వారా ఆంధ్రప్ర దేశ్ ప్రజల కలల రాజధాని సాకారం అవుతుంది అని బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు అన్నారు. కొత్త గా ఏర్పడిన ఏ రాష్ట్రానికి ఇవ్వని రీతిలో నిధులు కేటాయించడం డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే సాధ్యం అయ్యింది అన్నారు. భవిష్యత్తు లో అమరావతి కి ఇంకా నిధులు కేటాయిస్తాం అని చెప్పడం ద్వారా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూల దృక్పథం చూపారని ఎనుముల నాగేశ్వరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి పెద్ద పీట వెయ్యడం ద్వారా ప్రధాని మోడీ గారు గతం లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చి నట్టయ్యింది అని అన్నారు. రాష్ట్ర విభజన ద్వారా ఆంధ్రుల కి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా వెనుక బడిన జిల్లాలకి నిధులు కేటాయించడం హర్ష దాయకం అన్నారు. పోలవరం జీవనాడి పోలవరం మోడీ వరం అని జగన్ హయాంలో పడకేసిన పోలవరం పనులు ఇక శరవేగంగా నడవడానికి కావాల్సిన సంపూర్ణ సహకారం ఇవ్వడానికి కేంద్రం మరింత తోడ్పాటు అందించడం శుభ పరిణామం అన్నారు. రాబోయ్యే ఐదేళ్లలో లక్ష లాది కోట్ల నిధులు ఆంధ్రప్రదేశ్ కి రానున్నాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి లక్షాలది ఇళ్ళు కేటాయించడం ద్వారా పేదల ఇళ్ల కు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అన్నారు. ముద్రా పథకం క్రింద 20..లక్షల వరకూ ఋణ సదుపాయం కలిపించడం ద్వారా బడుగుల కు మేలు జరుగుతుంది అన్నారు. విదేశీ విద్య కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బడుగు విద్యార్థులకు విదేశాలకు వెళ్లి చదువు కొనే అవకాశం కల్గి%ళి%ది అన్నారు. రైతులకు, మహిళలకు పెద్ద పీట వేయడం ఎం ఎస్ ఎం ఇ లకు ప్రాధాన్యత ఇవ్వడం పారిశ్రామిక రంగం కి పెద్ద పీట వెయ్యడం ముదావహం అన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్స్ అభివృద్ధి చేస్తాననడం చాలా ఉపయోగం అన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత ఉపాధికి కేంద్రం ప్రాధాన్యత ఇచ్చింది అన్నారు.

# పారిశుధ్య కార్మికుల వేతనాల చెల్లింపుకు సత్వర చర్యలు తీసుకోవాలి

జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి
కార్మికులకు వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యం చేయడం తగదు అంటూ ఈఓఆర్టి, పంచాయతీ కార్యదర్శి పై తీవ్ర ఆగ్రహం.
స్థానికంగా ఉంటూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తెలియలేదా అంటూ ఈ ఓ ఆర్ డి పై ఆగ్రహం.
సమస్య జటిలంగా ఉన్నప్పుడు ఎలా సెలవుపై వెళ్లారు అంటూ పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం.
ప్రాథమికంగా 10 నెలల వేతన బకాయిలు మంజూరు చేయాలంటూ ఈ ఓ ఆర్ డి కి ఆదేశం.
ఇంటి పన్ను వసూలు జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలంటూ పలువురు ఫిర్యాదు. -పెన్ పవర్ కథనానికి స్పందన.







**కొమరోలు పెన్ పవర్ జూలై 23**

కొమరోలు గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న వారికి వెంటనే జీతాలు చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని టి ఉషారాణి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొమరోలు గ్రామపంచాయతీలో టెండర్ల పై పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ,స్వచ్ఛభారత్ కార్మికులకు గత 20 మాసాలుగా వేతనాలు నిలిచిపోయినందుకు నిరసనగా వారు గత ఐదు రోజులుగా పారిశుద్ధ పనులను నిలిపివేశారు. దీనితో పట్టణంలో చెత్త సేకరణ పనులు నిలిచిపోవడంతో ప్రజలు తమ ఇళ్లలోని, వ్యాపార సంస్థలలోని చెత్తను రోడ్లపై ,రోడ్లకి ఇరువైపులా దిబ్బలుగా వేస్తున్నారు .దీనితో ఏర్పడిన పారిశుధ్యలోపంతో ప్రజలు అంటు వ్యాధులను తలుచుకుంటూ తీవ్ర ఆందోళన గురవుతున్నారు. సదరు సమస్యను వివరిస్తూ పెన్ పవర్ దినపత్రికలో మంగళవారం కొమరోలు లో మళ్లీ నిలిచిపోయిన పారిశుద్ధ్యం పనులు అనే శీర్షికతో వార్త కథనం వెలువడింది .సదరు కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణిని కొమరోలు కు పంపించారు. ఆమేరకు ఉషారాణి మంగళవారం మధ్యాహ్నం కొమరోలు చేరుకొని పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. వారు తెలిపిన వివరాలతో జిల్లా పంచాయతీ అధికారి సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఒక 20 మాసాలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతుంటే మీరేమీ చేస్తున్నారంటూ ఈ ఓ ఆర్ డి ఆదం షఫీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 మాసాలుగా వేతనాలు అందకుంటే వాళ్ళు ఎలా కుటుంబాలను పోషించుకోవాలి అంటూ అంటూ స్థానికంగా ఉండి కూడా సమస్య తీవ్రతరం అయ్యేంతవరకు ఏమి చేస్తున్నారంటూ ఆమె ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులు సమ్మె చేయటం పట్టణంలో పారిశుధ్య సమస్య ఏర్పడడం తదితర తీవ్రమైన సమస్యలు ఉండగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కావడి సురేష్ కుమార్ ఎలా సెలవు పెట్టారంటూ ప్రశ్నించారు .వెంటనే ఆయన వచ్చి విధులలో చేరే విధంగా చర్య తీసుకోవాలని లేదా వెంటనే రికార్డులు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఎంపీడీవో ఈవో ఆర్డీలను ఆదేశించారు. టెండర్ల పై పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పంచాయతీలోని సాధారణ నిధుల నుంచి వేతనాలు మంజూరు చేయాలని, స్వచ్ఛభారత్ కార్మికులకు 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి వేతనాలు మంజూరు చేయాలని ఆమె కోరారు .పారిశుధ్య పనులు చేస్తున్న చిరు కార్మికులకు జీతాలు అందించవలసిన బాధ్యత అధికారులపై లేదా అంటూ ఆమె ప్రశ్నించారు. వెంటనే వారికి పది నెలల వేతనాలను వెంటనే అందించాలని అంతేకాక దుకాణాల ద్వారా వారికి నిత్యవసర వస్తువులు అందించేందుకు కూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సర్పంచి ,పంచాయతీ కార్యదర్శి సమన్వయంగా పనిచేస్తూ పంచాయతీ పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు .కొమరోలులో ఇంటి పన్ను వసూలు చేయడం లేదా అంటూ ఆమె ప్రశ్నించి వివరాలు సేకరించారు. కొమరోలు పట్టణంలో 12, 95000 రూపాయల మేర ఇంటి పన్ను డిమాండ్ ఉన్నదని, అయితే ఏడాది కేవలం 75000 మాత్రమే వసూలు చేశారని తెలుస్తుందని ఆమె చెప్పారు. ఇంటి పన్ను డిమాండ్ ఎంత ఉన్నది ఇప్పటివరకు ఎంత వసూలు చేశారు ఇంకా ఎంత వసూలు చేయాలి అనే వివరాలు వెంటనే తనకు తెలియజేయాలని ఆమె ఈఓఆర్డిని ఆదేశించారు .ఇలా పన్నులు వసూలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తే కార్మికులకు వేతనాలు ఎలా చెల్లిస్తారని ఆయన ప్రశ్నించారు. అందువల్ల కొమరోలు పంచాయతీలోని మూడు గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఇంటి పని వసూలు చేసే బాధ్యత అప్పగించి త్వరితగతిన ఇంటి పనులు చేయాలని ఆమె ఆదేశించారు. కొమరోలు పట్టణంలో దాదాపు 2000 పాత గృహాలు ఉండగా, మరో 60 కొత్త గృహాలు ఉన్నాయని ఇంజనీరింగ్ అసిస్టెంట్ గురు ప్రసాద్ జిల్లా పంచాయతీ అధికారికి తెలిపారు. కొమరోలు గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కావడి సురేష్ కుమార్ కు ఎవరు సెలవు మంజూరు చేశారు అంటూ ఆయన ప్రశ్నించగా , అనారోగ్యాన్ని కారణంగా చూపుతూ పోస్ట్ ద్వారా సెలవు పంపించారని ఎంపీడీవో తెలిపారు. అయితే సదరు సెలవును తిరస్కరిస్తున్నట్లుగా సురేష్ కుమార్ కు గ్రామ సచివాలయంలో వెల్ఫే రెస్టారెంట్ గా పని చేస్తున్న ఆయన భార్య ద్వారా తెలియజేయాలని అంతేకాక గురువారంలోగా సురేష్ కుమార్ వచ్చి విధులలో చేరాలని, లేదా రికార్డులను ఈవో ఆర్ డి కి అప్పగించాలని లేనియెడల ఆయనపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. కొమరోలు పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 25 లక్షల రూపాయల మేర వేతన బకాయిలు చెల్లించవలసి ఉన్నదని సిపిఎం కార్యదర్శి అంజమ్మ డిపిఓకు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కొమరోలులో వసూలు చేసిన ఇంటి పన్ను వసూళ్లపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అందువల్ల సమగ్ర విచారణ చేపట్టాలని కొమరోలు సహకార సంఘం మాజీ అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, మండల తెలుగుదేశం పార్టీ నేత వీరం రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి ,వార్డు మెంబర్లు సుభాని ,జమాల్ ,సిపిఎం కార్యదర్శి అంజమ్మ డిపిఓ కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ వసూలు చేసిన ఇంటి పన్ను ఆన్లైన్ ద్వారా ప్రభుత్వానికి జమ చేసి ఉండాలని, అలా కాకుండా అక్రమాలు జరిగి ఉంటే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఆమె వారికి తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జనరల్ ఫండ్ తక్కువగా ఉన్నదని అందువల్లనే పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించలేకపోతున్నామని, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఇటీవల స్వచ్ఛభారత్ కార్మికులకు 10 నెలల వేతన బకాయిలు చెల్లించామని పంచాయతీ సర్పంచ్ దండు శశికళ డిపి ఓకు తెలిపారు. సాధారణ నిధులు తక్కువగా ఉన్న సందర్భంలో టెండర్ కార్మికుల సంఖ్యను ఎందుకు తగ్గించలేదని డిపిఓ ప్రశ్నించారు. త్వరలో విడుదల కానున్న 15వ ఆర్థిక సంఘం నిధులనుంచి స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. కొమరోలు పంచాయతీలో ఏర్పడిన సమస్యపై జిల్లా కలెక్టర్ తమీమ్ఆన్సరియా చాలా సీరియస్ గా ఉన్నారని, సమస్యను పరిష్కరించేందుకు తనను వెంటనే కొమరోలుకు వెళ్లవలసిందిగా ఆదేశించారని ,ఆ మేరకు తాను ఇక్కడికి వచ్చానని అందువల్ల ప్రజాప్రతినిధులు, సంబంధించిన అధికారులు సమన్వయంగా పనిచేస్తూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని ఆమె కోరారు .కొత్త టెండర్లు వేసేంతవరకు పాత కార్మికులు విధులలో ఉంటారని, వారికి పనిచేసిన కాలానికి తప్పనిసరిగా వేతనాలు చెల్లిస్తామని ఆమె తెలిపారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న తమకు కూడా వేతనాలు అందడం లేదని స్వచ్ఛభారత్ కార్మికులు తెలియజేయగా త్వరలో గ్రామపంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు విడుదల కానున్నాయని వాటిలో 15% నిధులను పారిశుధ్య పనులకు వినియోగిస్తారని అందులో పారిశుధ్య కార్మికులకు వేతనాలు కూడా చెల్లించవలసిందిగా తాను సర్పంచ్ లను, సచివాలయ కార్యదర్శులను ఆదేశిస్తానని డిపిఓ తెలిపారు. కొమరోలు ఏర్పడిన సమస్య త్వరితగతిన పరిష్కారం కానీ రావలసి వస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో మార్కాపురం డిఎల్పిఓ సాయి కుమార్ ,కొమరోలు ఎంపీడీవో నరసింహారావు ,ఈ ఓ ఆర్ డి మరియు కొమరోలు గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి ఆదం షఫీ , మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ రాధా కృష్ణమూర్తి ,కొమరోలు సర్పంచ్ దండు శశికళ ,సిపిఎం నాయకురాలు అంజమ్మ ,టిడిపి నేతలు వెంకటేశ్వర్లు ,కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఈ నెల 27 వరకు



**పెద్దదోర్నాల, పెన్ పవర్ జూలై 23**

పట్టణంలోని దోర్నాల గ్రామ సచివాలయం.2 పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంపును మంగళవారం నుండి ఈనెల 27వ తేదీ వరకునిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాసర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపుల లోఆధార్ తీసుకుని పదేళ్లు దాటిన వారికి అప్డేట్ చేయడంతో పాటు ఇంటి అడ్రస్, వయసు, పేరు మార్పు, కొత్త ఆధార్ నమోదు వంటి సేవలు అందించనున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ సేవలు అందించనున్నారు, ఈ సదా అవకాశాన్నిమండలపరిధిలోని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని మండల పరిషత్ అధికారి నాసర్ రెడ్డితెలియజేశారు. ఈ ప్రత్యేక శిబిరంలో గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీ..వ్యక్తి మృతి



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 23**

బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చుండి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి పోలినేని చెరువు గ్రామానికి చెందిన కర్నేటి మాల్యాద్రి 39 అను వ్యక్తి తన సైకిల్ మీద రాత్రి 9 గంటలకు చుండి నుండి స్వగ్రామైన పోలినేని చెరువు గ్రామానికి బయలుదేరి వెళుతుండగా, చుండి గ్రామంలోని ఎంపియుపి స్కూల్ ఎదురుగా వెళ్లేసరికి, ఎ చుండి గ్రామానికి చెందిన చెరువుపల్లి లక్ష్మయ్య అనే కుర్రాడు తన మోటారు బైకును అతివేగంగా వచ్చి ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈఘటనలో కర్నేటి మాల్యాద్రి తలకు తీవ్రంగా రక్తస్రావం కావడంతో అక్కడే మరణించాడని కర్నేటి మాల్యాద్రి తల్లి ఆదెమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కర్నేటి మాల్యాద్రి మృతదేహాన్ని శ వపరీక్ష నిమిత్తం కందుకూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

## కౌలు గుర్తింపు కార్డులపై అవగాహనా కార్యక్రమం



**పొన్నలూరు పెన్ పవర్ జులై 23**

మండలంలోని సింగరబోట్లపాలెం గ్రామంలో ని రైతు భరోసా కేంద్రంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ కౌలు రైతులు భూయజమానులను ఒప్పించుకొని ఒప్పంద పత్రం ద్వారా కౌలు రైతుల ధ్రువీకరణ కార్డులను వీ ఆర్వో ద్వారా పొందవచ్చని తెలిపారు. కౌలు రైతులకు భూమి మీద ఎటువంటి హక్కులు ఉండవని, భూ పంట మీద మాత్రమే హక్కు అని అన్నారు. పదకొండు నెలలు మాత్రమే పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ పూర్ణ చంద్రరావు,గ్రామ వ్యవసాయ సహాయకులు, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం కార్యదర్శి కూరపాటి రాఘవ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## అనధికార బ్యానర్‌లు నిర్మించడం నేరం





**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 23**

అనధికార పొగాకు బ్యారన్ లు నిర్మించటం పొగాకు బోర్డు చట్ట ప్రకారం నేరమని పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఒంగోలు ఎం .లక్ష్మణ రావు తెలిపారు . మంగళవారం కందుకూరు వేలం కేంద్రం 27 ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో వారు బోర్డు సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం వారు అనధికార బ్యారన్ ల నిర్మాణం వలన కలిగే నష్టాలు రైతులకు వివరించాలని మరియు అలా నిర్మించడం చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ను దృష్టిలో ఉంచుకొని పొలాలు, బారన్ లు అధిక ధరలకు లీసుకు తీసుకోవద్దని తెలియ చేసారు. అలా చేయడం వలన భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుందని తెలిపారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ విధిగా పచ్చి రొట్ట ఎరువులు విత్తనాలు చల్లాలని దీనివలన నేల సారవంతం అవడమే కాకుండా మంచి నాణ్యమైన పొగాకు పండుతుందని తెలిపారు. అంతే కాకుండా రైతు సోదరులు పొగాకు మందేలను ఎప్పటి కప్పుడు తిరగ తిప్పాలని లేకపోతే పొగాకు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని అనదికార బ్యారన్ లు పొగాకు బోర్డు అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని, అలా నిర్మించడం పొగాకు బోర్డు చట్ట ప్రకారం నేరమని తెలియ చేసారు. అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కందుకూరు వేలం నిర్వహణ అధికారి కె రాజగోపాల్ రెడ్డి తో కలిసి శాఖవరం, వీర రాఘవుని కోట, పోకూరు గ్రామాలను సందర్శించి పచ్చి రొట్ట వేసిన పొలాలను పరిశీలించారు. అంతేకాకుండా పొగాకు బారన్ ల కండిషన్ పరిశీలించారు.

## చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్‌ల జయంతి వేడుక.





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 23:**

చంద్రశేఖర్ ఆజాద్ బాలగంగాధర్ తిలక్ ల జయంతి వేడుకలు మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రుడు రామకోటేశ్వరరావు పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చంద్రశేఖర్ ఆజాద్ చిన్న వయసులోనే ప్రాణాలను అర్పించారు నాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ స్థాపించి భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్,శివ వర్మ,జతిందాస్ ఇతర మిత్రులతో కలిసి విద్యార్థుల్లోనూ యువకుల్లోనూ స్వాతంత్రం ఎందుకు కావాలి అని ప్రచారం చేసి ప్రజలలో ఉత్తేజం నింపి దేశ స్వాతంత్ర కాంక్షను రగిలించేవారు బాలగంగాధర్ తిలక్ కూడా దేశ స్వాతంత్రం కోసం ఆనాడు ప్రజలందరినీ ఐక్యం చేయడానికి వివిధ పద్ధతుల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వరాజ్యం నా జన్మ హక్కు అనే నినాదాన్ని ఇచ్చి మన దేశాన్ని మనమే పరిపాలించుకుందామని హోమ్ రూల్ ఉద్యమాన్ని ప్రారంభించాడు వీరిద్దరూ మన దేశ స్వాతంత్రం కోసం వారి జీవితాల్ని త్యాగం చేసిన మహోన్నత వీరులు వారిని విద్యార్థులు యువకులు ఆదర్శంగా ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బట్టు జన్మదిన వేడుకలు



**పెద్దదోర్నాల పెన్ పవర్ జులై 23**

భ్రమరాంబ డిగ్రీ కాలేజ్ మరియు వసంత జూనియర్ కళాశాల విద్యాసంస్థల అధినేత బట్టు రమణారెడ్డి 54వ జన్మదినోత్సవ కార్యక్రమం మంగళవారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో భారీ కేక్ ఏర్పాటు చేసిబట్టు రమణారెడ్డి దంపతులచే కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు మండలములోని వివిధ పార్టీల నాయకులు అభిమానులు బట్టుఅనుచరులు భారీగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయటానికి వచ్చిన



ప్రముఖులు మాట్లాడుతూ ఈ వెనుకబడిన దోర్నాల పశ్చిమ ప్రాంతంలో గత పది సంవత్సరాల నుండి విద్యాసంస్థలను స్థాపించి వెనుకబడిన ఈ ప్రాంతంలో ఉన్నత విద్యను కల్పించినటువంటి ముఖ్య వ్యక్తి బట్టు విద్యాసంస్థల అధినేత బట్టు రమణారెడ్డి వారి సోదరుడు కరస్పాండెంట్ బట్టు సుధాకర్ రెడ్డి లకే దక్కుతుందని వారు కొనియాడారు. ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి. బట్టు రిత్విక్ రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస యాదవ్ దొడ్డ శేషాద్రి దేశం నాగేంద్రబాబు రావిక్రింది రామారావు వెన్నా.వెంకటేశ్వర్ రెడ్డి దేవయ్య చిట్టే శివారెడ్డి షేక్ వలి బొచ్చువీరారెడ్డి చంటి స్టేట్ బ్యాంక్ కళాశాల సిబ్బంది పవన్ కుమార్ రెడ్డి బెంజిమెన్ హుస్సేన్ భాష మహబూబ్ బాషా హనోక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం పట్ల వసతి గృహ సంక్షేమాధికారులు శ్రద్ధ వహించాలి

### బీసీ బాలుర వసతి గృహం లో వైద్య పరీక్షలు
### మెడికల్ ఆఫీసర్ డాక్టర్. సుమయ



**గిద్దలూరు పెన్ పవర్ జులై 23**

గిద్దలూరు మండలం సంజీవ రావు పేట గ్రామంలో గల బీసీ బాలుర వసతి గృహంలో సంజీవ రావు పేట ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ . సుమయ వసతి గృహం లోని విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ . సుమయ మాట్లాడుతూ వసతి వృహాల్లో నివసించే విద్యార్థిని 'విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు వారు వారి స్వగ్రామాలను 'తల్లిదండ్రుల ను వదలి ఉంటున్నారని వారికి వార్డన్లే సంరక్షములని వారి ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధుల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పరిశుభ్రతను పాటించాలని చేతులను ప్రతిరోజు పరిశుభ్రంగా కడుకోవాలని ముఖ్యంగా దోమలపై అప్రమత్తంగా ఉండాలని దోమల వ్యాప్తి నివారణకు జాగ్రత్తలు పరిశుభ్రత ఏకైక మార్గమని కాబట్టి విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు వ్యాధుల బారిన పడినప్పుడు వెంటనే స్థానిక ఏఎన్ఎంలు ,ఆశాలు సహకారంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకోవాలని తెలిపారు అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం హెచ్ ఇ ఓ బాదరయ్య, ఏఎన్ఎం లక్ష్మి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వెల్ఫేర్ సెక్రటరీగా మురాల వాసుదేవ్ గౌడ్

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 23**






హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో బాపట్ల జిల్లా వెల్ఫేర్ సెక్రటరీగా నియోజకవర్గంలోని కొల్లూరు గ్రామానికి చెందిన మురాల వాసుదేవ్ గౌడ్ మంగళవారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం మరియు రాష్ట్ర అధ్యక్షుడు సొంటి నాగరాజు నాయకత్వంలో వేమూరు నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడిగా ఉన్న మురాల వాసుదేవ్ గౌడ్ కు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో బాపట్ల జిల్లా వెల్ఫేర్ సెక్రటరీగా పదవిని చేపట్టారు. ఈ సందర్భం గా వాసుదేవ్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి వేమూరు నియోజకవర్గంలో బీసీలు కు ఎటువంటి అన్యాయం జరిగినా ఒక బీసీ నాయకుడిగా బీసీలకు న్యాయం జరగాలని పనిచేస్తూ ఉన్నానన్నారు. అదేవిధంగా తన సేవలను గుర్తించి హెచ్ ఆర్ సి ఐ లో జిల్లా కార్యదర్శిగా పదవి ఇచ్చినందుకు జిల్లా స్థాయిలో తనకు గుర్తింపు తీసుకొచ్చినందుకు కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు ఇచ్చినటువంటి పదవికి బాధ్యతగా ఉంటూ,న్యాయంగా వ్యవహరిస్తూ మానవ హక్కులకు ఎటువంటి భంగం వాటిల్లిన న్యాయమైన పోరాటం చేస్తానని మురాల వాసుదేవ్ గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## ప్రత్తిపాటి ఆదేశాలతో కదిలిన మున్సిపాలిటీ యంత్రాంగం





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 23**

మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గత నెల రోజుల నుండి మున్సిపాలిటీ పనితీరు పై పలు మార్లు సమీక్షలు నిర్వహించి, పట్టణంలో తాగు నీరు, వీధి దీపాలు, శానిటేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం ఉదయం 6 గంటల నుండి మునిసిపల్ కమిషనర్ శానిటేషన్ పనితీరును ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. శారదా హై స్కూల్ వద్ద స్మశానం, వేలూరు రోడ్డు, మార్కెట్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, పురుషోత్తమ పట్నం లోని పశువుల ఆసుపత్రి వద్ద డ్రెయిన్ ను పరిశీలించి శానిటరీ ఇన్స్పెక్టర్ లకు పలు సూచనలు చేశారు. నెల రోజుల వ్యవధిలో పట్టణ శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రత్తిపాటి పుల్లారావు చేసిన సూచనలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరం పని చేస్తామని, ప్రజలు కూడా ఈ ప్రయత్నానికి తమ వంతు సహకారం అందించాలని మునిసిపల్ కమిషనర్ ఈ సంధర్భంగా కోరడం జరిగింది. కార్యక్రమంలో మునిసిపల్ ప్రతిపక్ష నేత గంగా శ్రీను, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మురకొండ మల్లిబాబు, అజారుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి - సంక్షేమాలకు పెద్ద పీటవేసిన 2024-25 కేంద్ర బడ్జెట్

**ఆంధ్రప్రదేశ్ కు అగ్ర తాంబూలం ఇచ్చిన మోదీ ప్రభుత్వం**

**బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ**



వికసిత్ భారత్ 2047 విజన్ కు అనుగుణంగా మంగళవారం నాడు లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్ రూ.48.21 లక్షల కోట్లతో 7 సారి ప్రవేశపెట్టిన 2024-25 పూర్తి స్థాయి బడ్జెటులో అభివృద్ధి, మౌలికవసతుల సంక్షేమాలకు పెద్ద పీటవేశారని కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి. బడ్జెటులోపెద్ద పీట వేసి భారీగా నిధులు కేటాయింపు చేయట. హర్షినీయమన్నారు ఇంత పెద్ద ఎత్తున గత ఏ ప్రభుత్వాలు కేటాయించిన దాఖలాలూ లేవన్నారు ఒక ప్రక్క ఆంధ్రప్రదేశ్ ను ఆదుకుంటూనే దేశ సమగ్రతకు ఈ బడ్జెట్ అద్దం పడుతోందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు, విధ్య - నైపుణ్యాభివృద్ధికి రూ.1.48 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.2.66 లక్షల కోట్లు, మహిళాలాభివృద్ధికి రూ. 3.00 లక్షల కోట్లు, వ్యవసాయం - అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు, రైల్వేలకు రూ.2.50 లక్షల కోట్లు, పట్టణ గృహాలకు రూ.2.2 లక్షల కోట్లు, మధ్య తరగతి నివాసాలకు అభివృద్ధికి 10 లక్షల కోట్లు, రక్షణ శాఖకు రూ. 4.54 లక్షల కోట్లు, హోమ్ శాఖకు రూ.1.50 లక్షల కోట్లు, వైద్యానికి రూ. 89 వేల కోట్లు, విద్యుత్ కు రూ. 68 వేల కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ. 56 వేల కోట్లు, వాణిజ్యం - పరిశ్రమలకు రూ. 47 వేల కోట్లతో పాటు తదితర అన్ని శాఖలకు కూడా సముచితంగా కేటాయింపులు చేశారన్నారు. యువత కోసం ఐదు పథకాలు, 500 పెద్ద కంపెనీలలో కోటి మందికి ఉద్యోగాలు, ముద్ర రుణాలు 10 కోట్లు నుండి 20 లక్షల కోట్లకు పెంపు, 100 నగరాలలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, 12 పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు, అన్ని పంటల వుత్పత్తి 'మద్దతు ధరల పెంపు, పప్పు ధాన్యాలు - నూనె గింజలు - కూరగాయలు వుత్పత్తి పెంపు, ఖనిజాలు - మొబైల్స్ - రొయ్యలు - చేపలు - సోలార్ ఉత్పత్తులు - లెదర్ ఉత్పత్తులపై పన్ను మరియు కస్టమ్ డ్యూటీలు తగ్గింపు బడ్జెటులోని తదితర ముఖ్యాంశాలకు కూడా నిధులు సముచితంగా కేటాయించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు అగ్ర తాంబూలం ఇచ్చారని పేర్కొంటూ విభజనతో ఆర్థికలోటులో వున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించి అమరావతి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు ప్రత్యేక సాయంతోపాటు అవసరాన్ని బట్టి అదనపు సాయం, పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సత్వర సాయం, రాయలసీమ - ప్రకాశం - ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ క్రింద నిధులు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు, విశాఖ - చెన్నై కారిడార్ నోడ్లకు నిధులను కేంద్ర బడ్జటులో కేటాయింపు చేసినందుకు ప్రధాన మంత్రి, నరేంద్ర మోదీ గారికి, ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.

# చిలకలూరిపేటలో వీధి కుక్కల బెడద తప్పేదెన్నాడు ...!

**వెటర్నరీ సిబ్బంది ఉన్నారా లేరా...?**

**జాడ లేని కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు**

**ద్విచక్ర వాహనదారుల ఆందోళన**

**పట్టించుకోని అధికారులు**

**వీధుల్లోకి వెళ్లాంటే జంకుతున్న జనం**

**మున్సిపల్ అధికారులకు తలనొప్పిగా మారింది.**







**పల్నాడు జిల్లా పెన్ పవర్ ప్రతినిధి జూలై 23**

పట్టణంలో పెరుగుతున్న జనాభాకు తోడు వీధుల్లో కూడా కుక్కల సంఖ్య రోజురోజుకూ రెట్టింపు అవుతూనే ఉంది. పలు ప్రాంతాల్లో కుక్క ల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. వాటి నియంత్రణ చర్యలు చేపట్టాలని పుర ప్రజలు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులను మొరపెట్టుకుంటున్న ఆశించిన ఫలితం దొరకడం లేదు. విధి కుక్కల నియంత్రణ లో పసు వైద్య అధికారులకు బ్యాగ్యస్వామ్యం ఉన్న కానీ వారు చొరవ చూపని కారణంగా. కుక్క కాట్ల బాధితుల సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉన్నాయి.

చిలకలూరిపేట ప్రాంతంలో వెటర్నరీ సిబ్బంది ఉన్నారో లేదో ..? తెలియడం లేదు విధి కుక్కల దాడిలో గాయాల పాలైన వారికి ర్యాబిస్ వ్యాక్సిన్ లు అందుబాటులో ఉన్నాయో లేవో కూడా తెలియడం లేదు. పొరపాటున గ్రహపటూనో విధి కుక్కల దాడిలో గాయాల పాలు అవడం తో ముందుగా స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి వ్యాక్సిన్ లు అందుబాటులో లేక ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీయవలసి వస్తుంది. మున్సిపల్ అధికారులు వెటర్నరీ సిబ్బంది విధి కుక్కలను నియంత్రించలేనప్పుడు చికిత్సలకు అవసరమైన వైద్యలను వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచాలని పుర ప్రజలు వేడుకుంటున్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్లో భాగంగా అత్యున్నత న్యాయస్థానాల మార్గదర్శకాలను అనుసరించి ప్రభుత్వాలు విధి కుక్కల సంతాన ఉత్పత్తి జరగకుండా నియంత్రించేందుకు ఒక్కో కుక్కపై రూ సుమారు.1500 నుంచి రూ.1800లు ఖర్చు చేసేందుకు సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇచ్చిన విధి కుక్కలను నియంత్రించటం లో విఫలం అవుతున్నారు. దీంతో ఏదో ఒక మూల నుంచి నిత్యం ఫిర్యాదులు వెల్లువెత్తడమే కాక బాధితులు, ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది.

**గత టీడీపి ప్రభుత్వంలో.....!**

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కుక్కలను బందించి అటవీ ప్రాంతాల్లో విడిచి పెట్టడం .

**నియంత్రణ శస్త్రచికిత్సలు...:** వంటివి. అత్యున్నత న్యాయస్థానాల మార్గదర్శకాలను పాటిస్తూ సమర్థవంతంగా నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంలోని పాలకులు అలాంటి చర్యలు ఏవీ తీసుకోకపోవడం వల్లే కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాల పాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువుల పైకి కుక్కలు పరుగులు తీసి దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారు. జామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాల పాలవుతున్నారు. నియోజకవర్గ పరిధిలో దాదాపుగా ప్రతీ గ్రామంలో సుమారు 200 నుంచి 300 వరకు, మున్సిపాలిటీ పరిధిలో సుమారు వెయ్యికి పైగానే కుక్కలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ఉంది.

**విధి కుక్కల చెలగాటం...:** వీధికుక్కల చెలగాటం ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. పలు వార్డులో వీధి దీపాలు సైతం సరిగా లేకపో వడంతో కుక్కలు గుంపులు, గుంపులుగా సేద తీరుతున్నారు. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారిపై కుక్కలు దాడికి పాల్పడుతుండ డంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పురపాలక సంఘం గణాంకాల ప్రకారం పట్టణంలో గతంలో కన్నా మూడు రెట్లు వీధి శునకాలు పెరిగాయి అని. సాధారణంగా ఒక కుక్క ఏడాదికి 2 సార్లు సంతానోత్పత్తి చేస్తుంది. దీంతో వీధికుక్కల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా ( ఏడబ్ల్యూబిఐ) మార్గదర్శకాల ప్రకారం మున్సిపల్ అధికారులు పారిశుధ్య సిబ్బంది. వెటర్నరీ విభాగం తదితర విభాగాలకు చెందిన అధికారులు సమయక్తంగా కలసి ప్రతి కుక్కను పట్టుకొని రేబిస్ వ్యాక్సిన్‌తో పాటు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయించాలి. కానీ ఆచరణలో అది అమలు కాకపోవడంతో సామాన్య ప్రజలు కుక్కకాట్లకు బలవుతున్నారు. చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలో రోజు రోజుకు వీధి కుక్కల సమస్యలపై ఫిర్యాదులు అందుతుంటే వాటిలో 10% కూడా పరిష్కరించడం లేదనే ఆరోపణలున్నాయి. పట్టణంలో వీధి శునకాలు పసిపిల్లలను, పాఠశాల విద్యార్థులను తీవ్రంగా గాయపరుస్తున్నాయి. గతేడాది ;వీధి శునకాల దాడిలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో పాటుగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. విధి కుక్కల దాడిలో మూగా జీవలు సైతం ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

**వీధి కుక్కలు రెచ్చిపోవడానికి ప్రధాన కారణం...:**

అసలు వీధి కుక్కలు రెచ్చిపోవడానికి ప్రధానంగా వాటిని నియంత్రించలేక పోవడం ఒక కారణమైతే పారిశుధ్య సమస్య కూడా మరో కారణంగా మారింది. చాలాచోట్ల చెత్త కుప్పలు పెరుగుతుండటంతో వీధి కుక్కలు అందులోని కుల్లిపోయిన ఆహారాన్ని తింటూ అనారోగ్యాల బారినపడుతున్నాయి. దాంతో అటువైపుగా వెళ్లే వారిపై దాడులు చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్నాయి. కొందరు చిన్నారులు మృత్యువాత పడుతుండగా మరికొందరు చికిత్సతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంటున్నారు..

**కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు ఏవీ..?**

కుక్కల సంఖ్య పెరగకుండా మున్సిపాలిటీలు, పీహెచ్‌సీల పరిధిలో జంతు సంతాన నిరోధక కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఆ దిశ గా చర్యలు చేపట్టడం లేదు. కుక్కల నియంత్రణకు జంతు సంతానని యంత్రణ ప్రాజెక్టు కింద 50 శాతం నిధులను ప్రభుత్వం అందజేస్తుంది. మరో 50 శాతం నిధులను మున్సిపాలిటీలు సమకూర్చుకోవాలి. కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులో లేనట్లయితే మున్సిపల్ శాఖ అధికారులు టెండర్లు పిలిచి ఏజెన్సీలకు బాధ్యతలకు అప్పగించాల్సి ఉంటుంది. ఏజెన్సీ నిర్వాహకులు శునకాలను నియంత్రణ కేంద్రాలకు తీసుకువెళ్లి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించాలి. అనంతరం రేబిస్ టీకా ఇప్పించి ఎక్కడి నుంచి వాటిని తీసుకొచ్చారో అక్కడే వదిలివేయాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఇలా జరగడం లేదు. వీధి కుక్కలకు టీకాలు వేయాల్సి ఉండగా అధికారులు పట్టించుకోకపోవడంతో బెడద తీవ్రమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.

**నియంత్రణకు ప్రభుత్వ మార్గదర్శకాలు..**

పెంపుడు జంతువుల నమోదుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకరావడం. కుక్కల కుటుంబ నియంత్రణ వేగవంతం చేయడం, కుక్క కాటు ప్రమాదాల నియంత్రణ చర్యలు చేపట్టడం, ఎక్కువగా కేసులు నమోదు అవుతున్న ప్రాంతాల్లో వెటర్నరీ బృందాలను తరలించి కుక్కలను కట్టడి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పెంపుడు కుక్కలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, హోటల్స్, రెస్టారెంట్స్, ఫంక్షన్ హాల్స్, చికెన్, మటన్ సెంటర్లు వ్యర్థాలను వీధుల్లో వేయకుండా కట్టడి చేయడం, వీధి కుక్కల అంశంపై హోర్డింగ్స్, పోస్టర్స్, బిల్‌బోర్డ్స్‌తో ప్ర చారం చేయడం, వేసవి కాలంలో వీధి కుక్కల కోసం ప్రత్యేకంగా నీటి వస తులు కల్పించేలా చర్యలు తీసుకోవడం వంటివి చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో సూచించింది.

**యాంటి రేబిస్ టీకాలు అందుబాటులో..**

జిల్లాలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో యాంటీ రేబిస్ టీకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. కుక్క కరిచిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసు పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాల్సి ఉంటుంది. మూఢ నమ్మకాల వైపు వెళ్లవద్దని వైద్యులు సూచిస్తున్నారు. జిల్లాలో మందు కొరత లేదని వైద్యవ ర్గాలు చెబుతున్నాయి. కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, టీకా లు ఇప్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆయా మున్సిపాలిటీ, పంచాయతీ అధికారులు చొరవచూపించాల్సి ఉంది.

## చంద్రబాబు కృషి ఫలితంగానే రాష్ట్రానికి ప్రత్యేక నిధులు

**కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి నిధుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 23**

ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, సంప్రదింపుల ఫలితంగానే ఎన్నో ఏళ్ల తర్వాత రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లోనే ప్రత్యేక నిధుల కేటాయింపులు జరిగాయని హర్షం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలు గుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు ప్రత్తిపాటి. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చూపిన అసమర్థతకు, చంద్రబాబు అనుభవం, ముందు చూపునకు ఇదే నిదర్శనమన్నారాయన. కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, కేంద్రంలో పదవుల కన్నా రాష్ట్రాభివృద్ధి మాత్రమే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటలకు అర్థం కూడా ఇప్పుడు అందరికీ అర్థం అవుతోందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వారాల వ్యవధిలోనే వచ్చిన కేంద్ర బడ్జెట్ నుంచి అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో వెనకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ, పారిశ్రామిక నడవా అభివృద్ధికి తోడ్పాటు సాధించడం అభివృద్ధిపై తమకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు ప్రత్తిపాటి. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారాయన. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు ప్రయత్నాలకు ఇది ట్రైలర్ మాత్రమే అని, రానున్న అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అన్నింటా అగ్రస్థానంలో నిలపడమే ఆయన లక్ష్యమన్నారు ప్రత్తిపాటి. ముఖ్యమంత్రిగా దిల్లీ వెళ్లేటప్పుడు రాష్ట్రానికి ఏం తేవాలి? అందుకోసం ఎలా ప్రయత్నించాలి? నిధులు పథకాలు ఎలా సాధించుకోవాలి? అనే అంశాలపై జగన్ ఇకనైనా చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు ప్రత్తిపాటి. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడం, తర్వాత ప్రజలు అందించిన అద్భుతమైన ఆధిక్యాలతో ఇదంతా సాధ్యమైందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఐదేళ్ల తర్వాత కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రత్యేకమైన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ కలిసి రావాలని, అందరం కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్దామని సూచించారు.

## రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకే జగన్ ఢిల్లీ నాటకం...

**అసెంబ్లీని వదలి ఢిల్లీలో ధర్నాలంటే ప్రజలు హర్షించరు**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 23**

ప్రజా సమస్యలను పరిష్కరించే వేదిక అసెంబ్లీ కు హాజరుకాకుండా వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు కొత్తగా ఢిల్లీ డ్రామాలు మొదలుపెట్టారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీను ప్రజలు ఘోరంగా ఓడించారని.. అయినా ఆ పార్టీ నాయకులకు ఇంకనూ సిగ్గు రాలేదని మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హత్యాచారాలు ఎక్కువయ్యాయంటూ గగ్గోలు చేస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ వీధుల్లోకెళ్లి కొత్త నాటకం ఆడేందుకు మొదలుపెట్టారని ధ్వజమెత్తారు.

**అసెంబ్లీ వదిలేసి ఢిల్లీలో ధర్నాలా...**

రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలుంటే వదిలేసి ఢిల్లీ వచ్చి ధర్నా చేస్తానని చెబుతున్న వైఎస్ జగన్ తనపై ఉన్న కేసుల నుంచి తప్పించుకునేందుకు ఈ నాటకాలు ఆడుతున్నారని బాలాజి అన్నారు. రాష్ట్ర సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తే ఆంధ్ర ప్రజలు వింటారని.. కానీ జగన్ ఢిల్లీ వచ్చి నాటకాలు ఆడతామంటే విశ్వసించరని స్పష్టం చేశారు. ఐదేళ్లలో చేసిన తప్పులు బయటకు వస్తాయనే భయంతో.. వాటి నుంచి తప్పించుకోవడానికే జగన్ ఢిల్లీలో డ్రామాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక విమర్శలు చేయడం, రాష్ట్రపతి పాలన కోరడం దొంగే దొంగా అన్నట్లుందని అన్నారు. రాష్ట్రంలో శాంతభద్రతల సమస్యలు, ప్రజా సమస్యలైనా అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉండగా, తన ఉనికి కాపాడుకోవడానికి డిల్లీలో ధర్నాలంటూ పలాయనం చిత్తగించటం శోచనీయమన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం

# ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య ఆకస్మిక తనిఖీ

**నెల్లూరు, పెన్ పవర్ జూలై 23**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంను, పెదపవని ఈరోజు నెల్లూరు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య గారు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా పిల్లలకు వ్యక్తిగత శుభ్రత గురించి మరియు మెడిటేషన్ గురించి, హ్యాండ్ వాష్, పౌష్టికాహారం గురించిమరియు 7 ఆరోగ్య సూత్రాలు గురించి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఫ్లోరోసిస్ పై డాక్టర్ దివ్య గారు ఫ్లోరోసిస్ గురించి పిల్లలకు అవగాహన చేయడం జరిగింది, మరియు గురుకులం పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమం కూడా చేయడం జరిగింది



మరియు ప్రిన్సిపల్ స్నేహలత మేడం గారు, లింగసముద్రం డాక్టర్ అనురాధ మేడం గారు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది, ఖాదర్, పరిమళ, కృష్ణవేణి, అంకమ్మ, యశోద ఆరోగ్య కార్యకర్త. జోగేశ్వరరావు, ఆశా కార్యకర్త సుల్తాన్ బి పాల్గొనడం జరిగింది స్కూల్లో పిల్లలందరకు టెస్టులు, నిర్వహించడం జరిగింది. డాక్టర్ పెంచలయ్య గారు అంబేద్కర్ గురుకులం, పరిసరాల పరిశుభ్రత మరియు శానిటేషన్ ,నిర్వహణ పై సంతృప్తిని మరియు స్కూల్ ప్రినిసిపల్ స్నేహాలత గారిని అభినందించారు.